నాలుగు పేజీలు అ. బి. 0—1—0

గోలకొండపత్రిక
సంవత్సరి చందా వి.పి. రు. 25— 0—0
ఆరుమాసముల చందా „ 13— 0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు.
మే నేజరు
గోలకొండ పత్రిక

31-3-1955

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైదరాబాద 31-3-55 గురు

స్థాపితము 1925
రిజిస్టర్డ్ H నెం. 45

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ.

సంపుటము 8
సంచిక 72

100722

ఇది పూర్తి స్పెషల్ రైలు. బదిరీలో జో
శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం వా
సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర
రైలు.
బ్రాహ్మణ భోజన వసతులతో రు. 250 లు మా
17-4-55 రాజమండ్రినుండి బయలుదేరును.
టిక్కెట్లు కొద్దిగామాత్రం మిగ్గినవి. టిక్కెట్టు 1 కి
అడ్వాన్సుతంపీనతో రిజర్వు చేయబడును.
పూర్తి వివరములకు: కార్యదర్శి
శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం (రిజిస్టర్డు) రాజమండ్రి

నయాపుల్ విస్తరణభాగం కూలి ముగ్గురి దుర్మరణం

సుమారు 40 మంది వరకు గాయాలు

హైదరాబాద్, మార్చి 30

తమధ్యాహ్నం మూసీ నదిపైగల అఫజల్‌గంజ్ వంతెన (నయాపుల్) ప్రక్కల విస్తరింపబడుతున్న భాగంలో కొంత కూలిపోవడంతో ఇప్పటికి అందినవార్తలనుబట్టి (సాయంత్రం 6 గంటలు) 3 గురుచనిపోయారనీ 40 మంది గాయపడ్డారనీ తెలియవచ్చింది. గాయపడినవారిలో 15 మంది పరిస్థితి తీవ్రంగా ఉంది వీరిలో 7 గురు స్త్రీలు కూడా ఉన్నారు.

గాయపడినవారు వెంటనే ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

నయాపుల్‌కు కలిపి 12 స్తంభాలతో నిర్మించబడుతున్న భాగంలో 8 స్తంభాల విస్తరణభాగం ఇంకా కాచ్చిగా పైకి యీమధ్యాహ్నం కూలిపోయి 40 అడుగులలోతుకు పడింది. కొయ్యపట్టాలతో సిమెంటు కాంక్రీటుకు పోస్తుండగా సందర్భంగా పడిపోయి యీప్రమాదం సంభవించింది. ప్రమాద సందర్భంలో దీనిమీద 100 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఒక్కసారి అకస్మాత్తుగా భూకంపంవలె యీప్రమాదం సంభవించగా కూలిపోయిన వంతెన భాగపు కాక్రీటు పలకల కింద ఇంకా కొన్ని కేకలు పొరపడుచున్నవని భావించబడుతున్నది.

ప్రమాదం జరిగిన వెంటనే ఆర్మీ సహాయక బృందాలు వచ్చి సహాయం చేయడంతో చేతనాలు ప్రజలు దుర్మరణం పాలైన కార్మికుల్ని చూడడానికి తండోపతండాలుగా నయాపుల్ వద్ద చేరారు. పోలీసులు యీప్రాంతాన్నంతా జనసమూహం చేరకుండా కావలాకాచి శవాలను బయటికి తీయిస్తున్నారు పడిపోయిన కాంక్రీటు పలకలు తీయడానికి క్రేన్లు బుల్‌డోజర్లు కొరకు కబురంపబడింది. అందులో గాయపడినవారు ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

అఫజల్‌గంజ్ వంతెన అసలు 1908 లో నిర్మింపబడింది ఇది ఫ్లాగ్‌స్టోన్ కు 40 అడుగుల వెడల్పునదుంది. దీనిపై ఎక్కువ ట్రాఫిక్ ఉన్నందున 5 లక్షల రూపాయలతో యీ బ్రిడ్జిని రెండువైపుల 12 అడుగుల వరకు ఎక్కువ పెంచుటకు పి. డబ్ల్యు. డి. పూనుకొంది. 1954 మార్చి నుండి విస్తరణ సాగుతున్నది.

ఎ.ఎన్.ఎన్. కథనం

నిన్న 1-45 నిముషాలకు ఈ ప్రమాదం జరిగినది. సాయంత్రం ఆరుగంటల సమయానికి రెండువేలమంది బయటపడినవి 40 మందిగాయపడినారు. వీరిలో ఐదుగురు స్త్రీలుకలరు. గాయపడినవారిలో ఆసుపత్రిలో ఆందోళనకరంగా ఉన్నది.

ప్రమాద వార్త స్వల్ప కాలంలోనే నగరమంతా నలుచెరగులా వ్యాపించినది.

ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివకుమార్ లాల్ పోలీస్ కమీషనర్ సి. రంగస్వామి అయ్యంగార్ డిప్యూటీ పోలీస్ కమీషనర్ సి. వి. పాటిల్ అసిస్టెంట్ పోలీస్‌కమీషనర్ కాల్‌రాజ్ ప్రమాద వార్త అందగానే నయాపుల్ వద్దకు వెళ్ళి తగుజాగ్రత్తలు వస్తుతదేశారు ప్రమాదంలో చిక్కుకొన్నవారు గాయపడినవారి రక్షణకు అవసరసహాయం మిచ్చుటకు విశ్వాట్లుచేయబడినవి.

రాష్ట్రముఖ్యమంత్రి బూర్గులరామకృష్ణారావు పి.సి.సి. అధ్యక్షులు కె. వి. నరసింగరావు సహకారమంత్రి డాక్టర్ ఎమ్ చెన్నారెడ్డి, విద్యాశాఖ ఉపమంత్రి సంగెంలక్ష్మీబాయి, డిప్యూటీ హోం మంత్రి శ్రీనివాసరావు ఎల్లెస్సార్, డిప్యూటీ కార్మికమంత్రి ఎం. ఎస్. రాజలింగం, ప్రధాన కార్యదర్శి పి. వి. ఆర్. రావు హోంసెక్రటరీ చంద్రకాంతరావుగారు మేయర్ ఎం.పి. అబ్దుల్ ఖయ్యూమ్‌ఖాన్ చీఫ్ ఇంజినీర్ మొదలగువారు ప్రమాదస్థలాన్ని దర్శించి వివరణచేశారు.

నయాపుల్ విస్తరణకార్యక్రమం కాంట్రాక్టు పద్ధతిపై జరుగుచున్నది. కాంట్రాక్టర్ తెలుపుచున్న వివరాల ప్రకారం ఈరోజు 35 మంది కార్మికులు నియోగింపబడినారు. నిర్మింపబడుతున్న 60 అడుగులబాడవు కుంటకు కాంక్రీట్ స్లాబ్ శ్రేణులో పనిచేస్తూ కూలిపడినవి. కూలిపడిన భాగాన్ని ఎత్తివేయడంలోను దానిలో చిక్కుకున్న కార్మికుల బయటికి లాగడంలోను పజలు పోలీసులు జాగ్రత్తచేశారు.

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ఎమ్.ఎస్. రాజలింగం కొంత ప్రమాద స్థలానికి వచ్చి కాంట్రాక్టరు మరియు చీఫ్ ఇంజినీర్‌తో పరిస్థితుల విచారించారు. హాస్పిటల్‌కు వెళ్ళి గాయపడినవారిని చూచారు. గాయపడినవారిలో పక్కన శిక్షణపొందుతున్న ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ కైలాస్ బిష్ణాగలరు. హయిద్రాబాద్ శాసనసభ సభ్యులు (పతిక్షి) నాయకుడు దేశ్‌పాండే ప్రమాదస్థలాన్ని చూచారు. ప్రమాదం కారణమునకు గిగినది ఇంకా నిర్ధారణ చేయబడలేదు.

గాయపడినవారిలో మరొకరు మరణించారు. పి.డబ్ల్యు.డి.గాయపడినవారికి రు. 300 వంచి పెట్టినది.

(ఎ.ఎన్.ఎన్.)

రాజస్థాన్ విభజన

బికనీర్ ప్రజలఅభ్యర్థన

అహమదాబాద్, మార్చి 30

తూర్పు పశ్చిమ రాజస్థాన్‌లుగా రెండురాష్ట్రాల నిర్మించాలని ఇదివరలే రాష్ట్రాల పునర్నిర్మాణసంఘం జైపూర్ మరియు బికనీర్ ప్రజలు కోరారు. వీరుపశ్చిమ రాజస్థాన్‌లో జోధ్‌పూర్ బికనీర్‌లు ఉండాలని కోరారు.

జోధ్‌పూర్ బికనీర్‌లకు ఇప్పటి రాజస్థాన్‌లో తగు ప్రాముఖ్యం లభించలేదన్న కారణంపై ఈవిభజన కోరబడుతున్నది. (యు-పి-ఐ)

పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణ ఉద్యమం

కరాచీకి ఆఫ్గానిస్థాన్ తీవ్ర ఆక్షేపణ

కొత్తఢిల్లీ, మార్చి 30

పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణకు తీవ్ర అక్షేపణను ఆఫ్‌గనిస్థాన్ ప్రభుత్వం తెలుపుతూ పాకిస్థాన్ ప్రభుత్వం ఈ ప్రయత్నాన్ని మానవలసిందిగా కరాచీలోని తన ప్రతినిధిని ఉపసంహరించుకొనగలదని పాక్ ప్రభుత్వానికి ఆఫ్‌గనిస్థాన్ ప్రభుత్వం తెలిపినది. ఆఫ్‌గన్ ప్రభుత్వ అభిప్రాయాలను తెలుపవలసినదిగా కరాచీలోని ఆఫ్‌గనిస్థాన్ చార్జిడి అఫేర్స్ కోరబడినారు. కాబుల్ రేడియో నుండి ఆఫ్‌గన్ ప్రధాని సర్దార్ మహమ్మద్ దావూద్ చేసిన బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో స్పష్టం చేయబడినది. ఈ ప్రకటనపాఠం ఢిల్లీలోని ఆఫ్‌గన్ రాయబార కార్యాలయంచే విడుదల చేయబడినది.

స్వతంత్ర పఖ్తూనిస్థాన్ భూభాగాలను పాకిస్థాన్ ఆక్రమించుకొని వాటిని కలిపివేయుటకు చేస్తున్న ఎత్తులలో ఒక భాగం పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణను దీనివల్ల ఆఫ్‌గన్ ప్రజలు అధిక ఆందోళనను ప్రకటిస్తున్నారని ఆఫ్‌గనిస్థాన్ ప్రభుత్వం తెలుపుతున్నది. ఆఫ్‌గన్ మంత్రివర్గం పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణ సమస్యపై అత్యవసరసమావేశాన్ని జరిపి పాక్ ప్రభుత్వచర్య సమర్థనీయం కాదని అభిప్రాయపడినది.

పాకిస్థాన్ ప్రభుత్వం పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణకై తీసుకొంటున్న చర్య వర్తమాన భవిష్యత్ ప్రభావాలనుగమనించి ఉన్నది. పఖ్తూనిస్థాన్ ప్రజల శాంతిశాలను గమనించకుండా ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా ఈ చర్య తీసుకొంటున్నది. పఖ్తూనిస్థాన్ ప్రజల ఉద్యమాన్ని అణచుటకు చేయబడిన ఎత్తుమాత్రమే ఇది. [యు-పి-ఐ]

పార్లమెంటరీ పద్ధతిలో ఎన్నడూ నమ్మకం లేదట

అయినా ఆంధ్ర ఎన్నికల ఫలితాలు ప్రజా అభిప్రాయానికి ప్రతిబింబాలు కావని

అజయ ఘోష్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 30

ఆంధ్రలో ఎన్నికల ఫలితాలు కారణంగా పార్లమెంటరీ వ్యవహారాలవల్ల తమకు విశ్వాసాలేమీ మారలేదని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ నేడిక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. పార్లమెంటు ద్వారా శాంతియుత పరివర్తనలో నిజమైనమార్పు వస్తుందని కమ్యూనిస్టుపార్టీ ఎన్నడూ నమ్మలేదనికూడా అజయ ఘోష్ పేర్కొన్నారు.

కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ 12 రోజులు యిక్కడ సమావేశమై జరిపిన చర్చల అనంతరం నేడు అజయఘోష్ పత్రికల వారితో విలేకరివారి సమావేశమైన ఆంధ్ర ఎన్నికల ఫలితాలు ప్రజల అభిప్రాయానికి ప్రతిబింబాలు కావనీ ఇదేవిధమైన యీ ఆంధ్ర ఎన్నికలు కూడా ఖరీదు పరిధాయనీ అన్నారు. ఎన్నడూ కమ్యూనిస్టుపార్టీ సైద్ధాంతిక ప్రాతిపదిక విధానాన్ని శోధిస్తున్నదని ఆయన తెలిపారు.

ఆంధ్ర ఎన్నికల ఫలితాలనుబట్టి ఆంధ్ర నాయకత్వంపై అభిప్రాయభేదాలున్నాయనీ ఆంధ్ర నాయకత్వాన్ని మార్చడానికి తలంపులున్నాయనీ ప్రచారమౌతున్న వదంతులను అజయ ఘోష్ ఖండించారు. కేంద్ర కమిటీ యీ విషయాన్ని ఆలోచించనేలేదని ఆయన అన్నారు.

ఆంధ్ర ఎన్నికల ఫలితాలనుబట్టి తేల్చుకోవలసిన అంశాలను పేర్కొంటూ శ్రీ అజయఘోష్ కమ్యూనిస్టు పార్టీ నిర్వికారుడు తీవ్రమైన జరపాల్సి ఉందనీ ఇందులకన్న ప్రముఖంగా శాంతియుతం సాగించాల్సి ఉందనీ పార్టీ నిర్వహించవలసిన పాత్రమున్నదనీ అంటం చేయవలసి ఉందనీ అన్నారు.

"ఆంధ్ర ఎన్నికల్లో 27 లక్షల మంది లేదా ప్రతిశతం 31 మంది కమ్యూనిస్టుపార్టీకి ఓటువేశారు 1952 ఎన్నికలతో పోలిస్తే యీసంఖ్యలో పెరుగుదల కాన్పిస్తున్నది. కాబట్టి పార్టీకి అంధ్రప్రజల్లోగల ప్రభావం తెలియగలదు. అసెంబ్లీలో పార్టీ గెలుచుకున్న సీట్ల సంఖ్యమాత్రం ప్రజల్లో పార్టీ పలుకుబడికి సూచిక కాజాలదు." అని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ యీరోజు ఒక ప్రకటనద్వారా తెలిపింది. మొత్తానికి కమ్యూనిస్టుపార్టీ రాజకీయంగా అపజయం పొందినట్లు యీ ప్రకటనలో ఉంది. కేంద్రకమిటీ ప్రకటనలో కమ్యూనిస్టు పార్టీ అపజయా

కాశ్మీర్‌కు ఆర్థిక సహాయం

భారతప్రభుత్వానికి బక్షీ విజ్ఞప్తి

జమ్ము, మార్చి 30

కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ నేడు రాష్ట్రశాసనసభలో ప్రసంగిస్తూ రాష్ట్రం సాంఘికంగా, ఆర్థికంగా, విద్యావిషయకంగా వెనుకబడి వున్నందున యీరోజుగా ఆర్థిక సహాయము చేయాలని భారతప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బడ్జెటుచర్చపై ప్రసంగిస్తున్న ప్రధాని షేక్ అబ్దుల్లా ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికను సక్రమంగా అమలుజరుగలేదని, పెద్ద అభివృద్ధిసమస్యలేవీ కాశ్మీరు ఇబ్బందులేదని ఆక్షేపించారు.

హయిదరాబాద్ మునిసిపల్ బడ్జెటు

సమావేశం

హైదరాబాద్, మార్చి 30

1955 56 మునిసిపల్ బడ్జెటును పరిశీలించుటకు ఆహ్వానింపబడిన హయిదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేకసమావేశం అఫ్జల్‌గంజ్ బిల్డింగ్ నిన్నటి ప్రభుత్వంలో మరణించినవారి పట్ల సానుభూతి సూచకంగావాయిదా వేయబడినది.

బాధితుల కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ మాధవరావు అన్వారీ ప్రతిపాదించిన తీర్మానం ఆమోదింపబడినది.

శ్రీమతి షాహజహాన్ బేగమ్, యాదగిరిరావుగారలు హృదయవిదారకమైన సంఘటన వివరాలను వర్ణించారు. ఒక నిముషం మౌనంఆచరింపబడినతర్వాత సమావేశం వాయిదావేయబడినది.

హయిద్రాబాద్ దివ్యజీవన సంఘం

ఆధ్వర్యాన రాయ్ వరవరనరసింగరావుగారి చేతిమీద గౌలిపురాలో శ్రీరామనవమి ఉత్సవంజరుగుతుంది. ఉదయం పదిగంటలకు ఇంజిగంటవరకు యజ్ఞగాయత్రీహోమం జరుగుతుంది. సాయంత్రం 6 నుండి 9 వరకు జరిగే సత్సంగమునకు శ్రీ కె. వి. హనుమంతరావుగారు అధ్యక్షత వహిస్తారు. (ఎ-ఎన్-ఎన్)

రాష్ట్రంలో విద్యావ్యాప్తి

విద్యాశాఖ డిమాండ్లపై చర్చకు

శ్రీ ఎక్బోటే సమాధానం

హైదరాబాద్, మార్చి 30

తమ శాఖల బడ్జెటు డిమాండ్లపై జరిగిన చర్చకు విద్యాస్థాయిక స్వపరిపాలనామంత్రి గోపాల్‌రావు ఎక్బోటే నేడు సమాధానమిస్తూ గడచిన కొన్ని సంవత్సరములలోనుండి రాష్ట్రంలో విద్యావ్యాప్తి విద్యావిధాన పునర్నిర్మాణం మరుగుగా సాగిపోతున్నదనిఅన్నారు

గడచిన ఆరు సంవత్సరాలలోగా ఈశాఖపై వ్యయం రు. రెండుకోట్ల నుండి రు 9 కోట్లవరకు పెరిగినదని విద్యావ్యాప్తి ప్రభుత్వం చేయుచున్న కృషికి ఇంతకన్నా మరేసదర్శనం అవసరంలేదని అన్నారు. శ్రీఎక్బోటే ఉర్దూపట్ల ప్రభుత్వం ఎట్టి పక్షపాతాన్ని అవలంబించుటలేదని ఉద్ఘాటించారు. ఉర్దూ నేర్చుకొనగోరే విద్యార్థులసంఖ్య అధికంగా ఉన్నచోట్ల అట్టివిద్యాలు చేయబడుతున్నవని స్పష్టంచేశారు. వీరు విశ్వవిద్యాలయానికి స్వపరిపాలన హక్కులేదని చేయబడిన విమర్శల ఖండించారు. యూనివర్సిటీ వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యంకల్పించుకొనడం లేదని సూచించారు.

విద్యామంత్రి సభలో త్వరలో మూడుబిల్లులు ప్రవేశపెట్టబడగలవని తెలిపారు. ఇవి యీసమావేశాలలో బిల్లు

ప్రభుత్వం హయిస్కూలురియు కళాశాల విద్యమీదవ్యయాన్ని తగ్గించి ప్రాథమిక విద్యపై వెచ్చించదలచిన్నన్నది. ఉన్న తవిద్యనుగూర్చి ప్రయివేటు సంస్థలుఎక్కువశ్రద్ధ తీసుకొనవలెను. వాలంటరీ ఎయిడెడ్ స్కూళ్ళు సంతృప్తికరంగానే పనిచేస్తున్నవి. ఇట్టి పాఠశాలలు 791 ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చబడినవి. 500 కన్నా జనాభా తక్కువఉన్న గ్రామాలలో వాలంటరీ ఎయిడెడ్ పాఠశాలల స్థాపనకు ప్రోత్సాహం ఇవ్వబడుతున్నది. ప్రభుత్వం బేసిక్ విద్యకు ప్రోత్సాహిస్తున్నది. పదమూడు బేసిక్ శిక్షణ కేంద్రాలు ఈ సంవత్సరంనిర్వర్తనమవుతున్నవి. ప్రస్తుతం ఇట్టివి తొమ్మిది పాఠశాలలుమాత్రమేకలవు. భిక్షమూర్ బేసిక్ శిక్షణ కేంద్రం కళాశాల స్థాయికి మార్చబడగలదు. వచ్చే విద్యాసంవత్సరంలో వరంగల్, నల్గొండ, కొరంగాబాద్‌లలో మూడు శిక్షణ కళాశాలలు తెరవబడగలవు. రాష్ట్రంలో 9214 మంది శిక్షణ పొందిన ఉపాధ్యాయులు 18531 మందిశిక్షణపొందనివారు ఉన్నారు. విద్యాస్థాయిని పెంచుటకు శిక్షణపొందని వారందరికి శిక్షణ

బాధితుల కుటుం

సహాయం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి

హయిద్రాబాద్

నయాపుల్‌కు ఇరువైపులా విస్తరింపబడ కొంత కూలిపడటంవల్ల ముగ్గురు మరణి మందికిపైగా గాయపడినారు.

ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు అ టనను ప్రస్తావించి బాధితుల కుటుంబాలక పారు. ప్రభుత్వం ఆవసర సహాయం చేయు ఇచ్చారు.

అఫ్జల్‌గంజ్ పుల్‌కు రెండువైపులా చేయబడుతున్న పుల్ హాల్‌లో ఉస్మానియా ఆస్పత్రికైపు కొంతభాగం కూలిపడటంవల్ల ముగ్గురు మరణించినట్లు 40మంది గాయపడినట్లు నేడు రాష్ట్రశాసనసభలో ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ప్రకటించారు.

ప్రమాదం జరిగిన రెండుగంటల తర్వాత ఆ ప్రదేశాన్ని చూచివచ్చిన ముఖ్యమంత్రి మరణించిన ముగ్గురిలో కిశోరు కూలిపడిన భాగం క్రిందనుండి తీయబడినాడని మిగతా ఇద్దరు ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో చేర్చబడిన తర్వాత అసువుల గోల్పోయినారని శాసనసభలో తెలిపారు. ప్రభుత్వపక్షాన గాఢంగా సంతాపాన్ని [illegible] ఈ ప్రమాదానికి గురిఅయినవారిబంధువులకు ప్రభుత్వం వీలయినంత సహాయాన్ని చేయగలదని ప్రమాదాన్ని గూర్చి నిష్పక్షపాత నష్టంపరవలసినదిగా ఇంజినీర్లు కోరబడినారని వారినిపేక్ష్యగలో తమకు అందగలదని విశ్వసిస్తున్నట్లుల నూచించారు ముఖ్యమంత్రి.

"నేటి మధ్యాహ్నం రెండుగంటలకు అతి విచారకరమైన సంఘటన జరిగినది. నయాపుల్ యొక్క రెండువైపులా పన్నెండు అడుగుల వెడల్పు పుట్‌పాత్ నేయుటకు ఒక సంవత్సరంనుండి పనిజరుగుతున్నది. ఈబ్రిడ్జిపై ఎక్కువఒత్తిడి ఉండటంవల్ల దీనిని బాగుల పరచుటకు నిర్ణయించబడినది. బ్రిడ్జికి ఉస్మానియా ఆస్పత్రికైపున ఎనిమిది బీములు వేయబడినవి తొమ్మిదవబీముపై నేడు పని ప్రారంభించబడినది. నేటి మధ్యాహ్నం రెండుగంటలకు విస్తరింపబడుతున్న భాగంలో ఆరు అడుగులపొడవు బీమ్ కూలిపడినది. ఈ సమయమున దానిపై 32మంది పనిచేస్తూఉండిరి. వీరుకాక ఇంకొక ముగ్గురు కూలీలు కొందరు బండ్రాళ్లు మరికొందరు ఈ బీమ్‌క్రిందఉండిరి. ఈ ప్రమాదంవల్ల పలువురు గాయపడితిరనీ, కొందరు కూలిపడిపోయిన భాగంక్రింద అణగిపోయి మరణించి తీంటారని తలచబడుతున్నది, అని తెలిపారు.

శ్రీ రామకృష్ణారావుగారు ప్రమాదంజరిగిన ప్రదేశాన్ని పగలు నాలుగు గంటలకు చూచినట్లు తెలిపారు. వీరు వెళ్ళినసమయంలో పడిపోయిన భాగం తీసివేయబడుతుండెను. పోలీసులు ఇంజినీర్లు పనిచేశారు. కూలిపోయిన భాగాన్ని తీసివేయుటకు 15 మం

వాండ్లలో ఇద్దరు అసువుల గోల్పో డంవల్లఇక కన పరి ఉండెను. ఇంకొక కనికి కాలువిరిగిన మిగతావారికి గి తగిలినవి.

ఈ వివరముల ముఖ్యమంత్రి చ యం గాయపడిన పాడుభూతిని తె బాధితుల కుటుం ములు సహాయాన్ని అన్నారు.

(ప్రతిపక్ష నాయకుడు దేశ్‌ముఖ్ తమ అంశాలు. స్పీకర్ భూతిని తెలిపారు

పి.సి.సి. అధ్యక్షులు హయిద్రాబాద్ గ్రామ్ అధ్యక్షులు రావు అఫ్జల్‌గంజ్ వినగానే ప్రమాద వెళ్ళి గాయపడిన వచ్చారు. శ్రీ నరి చాలా ఘోరమైన ఉంది మరణించి టం జరిగినదని అయిన వారి తమ తెలిపారు ప్ర ఉన్నదని తిరిగి జ టం ప్రభుత్వ తీసుకొనగలదని అన్నారు.

భారత

రాజ్యసభల

న్యూఢి

"భారతప్ర పుస్తకాలకు ప్ర భాలుతీయాలన్న ఒకవేళ ఏర్పాటు వచ్చినట్లయితే తుంది. కాని ప్ర

పూర్ణాయాత్రా
బ్రిడ్జి టికెట్లు- ఎడ్వర్టయిజ్ మెంట్లు నిజమూ కావచ్చును.
అబద్ధమూ కావచ్చును.
కాని
బి. కె. మంగరాజుగారి

దేశంలో పిచ్చివారి సంఖ్య పెరుగుతున్నదట

న్యూఢిల్లీ, మార్చి 30

దేశంలోని మానసిక వికిత్సాలయాల్లోని రోగులసంఖ్య 1952 నుండి పెరుగుతున్నది.

కేంద్ర డిప్యూటీ ఆరోగ్యమంత్రిణి శ్రీమతి చంద్రశేఖరన్ నేటి లోక సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పైనమాచారం తెలిపారు. దేశంలో ప్రస్తుతం 27 మానసిక వికిత్సాలయాలు ప్రభుత్వాధీనంలో నడుస్తున్నాయట.

హైదరాబాదు స్టేటు సోషల్ వెల్ ఫేర్ ఎడ్వైజరీ బోర్డు కింద ఈ క్రింద చెప్పబడిన రెండు పదవులకుగాను దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసరు.

యోగ్యతలు, మరియు అనుభవము

[ఎ] కనీసము పట్టభద్రుడై యుండవలెను.

[బి] ఆడిట్ మరియు అకౌంట్సు పరీక్షలలో ఉత్తీర్ణులైనట్లు డిప్లమా లేక సర్టిఫికేటు పొందియుండవలెను. అకౌంట్సు ఆఫీసులలో కనీసము 10 సం॥లు పనిచేసినవారికిని, గాని లేక భారతదేశపు కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వారిచే జరుపబడు సబార్డినేట్ అకౌంట్సునర్వీస్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికిన్నీ ప్రాముఖ్యము యివ్వబడును.

లేక

సీనియర్ బుక్ కీపింగ్‌లో డిప్లమాపొంది, కనీసము 3-5 సంవత్సరముల పాటు గవర్నమెంటులోగాని లేక ప్రైవేటు సంస్థలోగాని పనిచేసి యుండవలెను.

[సి] సోషల్ వెల్ ఫేర్ పనితో పరిచయము గాని లేక దానియందు కొంత అభిలాష జ్ఞానము కలిగియుండవలెను.

వయస్సు. 40 సం॥ లకు తక్కువ ప్రత్యేక పరిస్థితులలో రియాయతి ఉంటుంది.

వేతనము.- బి.జి, రు. 250-450.

2. వెల్‌ఫేర్ ఆఫీసరు:

యోగ్యతలు.

1. గుర్తింపబడిన విశ్వవిద్యాలయము నుండి పట్టభద్రుడై యుండవలెను.

2. [ఎ] సోషల్ సర్వీస్ నడిపించుటలో పోస్టుగ్రాడ్యుయేటు డిగ్రీ లేక డిప్లమాపొందియుండి సోషల్ సర్వీస్ పనిలో మూడు సంవత్సరముల అనుభవము ఉండిన అధికము.

లేక

[బి] సోషల్ సర్వీస్ సంస్థలో ముఖ్యమైన పదవియందు 5 సంవత్సరముల అనుభవము కలిగియుండవలెను.

అభ్యర్థి స్త్రీయైన మేలు. వేతనము రు.160-10, 330 స్కేలులో ప్రథమ బేసిక్ వేతనము రు. 160/- లు.

పై రెండు పదవులు అనిత్యమైనవి. (టెంపొరరీ) ఇరువైపుల రెండు నెలల గడువు నోటీసుతో ముగియవచ్చును.

దరఖాస్తులు 1955 సం॥ ఏప్రియల్ 10 వ తేదీ నాటికి అసలు యోగ్యతా పత్రికలతో గాని (టెస్టిమోనియల్స్) లేక సర్టిఫైడ్ కాపీలతో గాని సోషల్ సర్వీస్ డైరెక్టరు కార్యాలయమునకు స్టేటు సోషల్ వెల్ ఫేర్ ఎడ్వైజరీ బోర్డు కార్యదర్శి పేర పంపవలెను.

శ్రీ శోభనాద్రీశ్వరుని పైత్రికము॥ అష్టమి సా. 4-15 ఆర్ద్ర వ. 11-31 రా. వ 10 54 తెల్ల 12-25 వ. దినం 30 21 గూ ఉ 5-57 సూ॥ 6-11

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 428 0

1955 మార్చి 31

గురువారము

మనవిద్యాశాఖ (3)

మనకు ఒక సెంట్రల్ రికార్డు శాఖ గలదు. ఈ శాఖ పక్షాన అప్పుడప్పుడు కొన్ని పుస్తకాల ప్రకటనలు జరుగును. అయితే ఇప్పటివరకు తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన వివరాలను తెలుపు పుస్తకమొక్కటిగూడ ఈశాఖ పక్షాన ప్రకటితము కాలేదు. ప్రతి సంవత్సరం గ్రంథాలయాలకు ఆర్థిక సహకారము చేయుటకొరకై మనము 17 వేల రూపాయలను మన ప్రభుత్వము మంజూరుచేయుచున్నది. మన గ్రంథాలయాల అవసరాలను పరిశీలించినపుడు నిజానికిది చాలా తక్కువమొత్తమని చెప్పవచ్చును. ఈ మొత్తమును ఎక్కువ చేయవలసిన అవసరము కలదు. ఈ మొత్తమునుండి ఈయబడుచున్న ఆర్థిక సహకారముగూర్చి అసంతృప్తి వ్యాపించియున్నది. అందుచేత ఈ డబ్బును గ్రంథాలయాలకు పంపకము చేయు బాధ్యత ఒక ఆనధికార సంఘమైన కన్పుగించిన బాగుండునని మేము సూచించుచున్నాము. ఈ సలహాసంఘములో గ్రంథాలయోద్యమమందు అభిమానము కలిగి, ప్రజావిశ్వాసము చూరగొన్న వారిని నియమించుట అవసరము.

జిల్లా పాఠశాలలలో తగిన ఉపాధ్యాయుల కొరత, సరియైన వసతిలేని లోటు కన్పడుచున్నదని మేము ఇదివరకు తెలిపియున్నాము. ఇందుకు నిదర్శనముగా మేము ఎన్నిటినైనను చూపించగలము. వరంగల్ లోని బాలికా పాఠశాల, ఎల్లారెడ్డిలోని ఉన్నత పాఠశాల మొదలైనవి ఇట్టి నిదర్శనాలలో కొన్ని మాత్రమే. ఇవిగాక విద్యాశాఖలోని అవకతవకలు మరికొన్ని మా దృష్టికి వచ్చినవి. ప్రాథమికపాఠశాలల గ్రంథాలయాలకొరకు చందాలు మాత్రము వసూలుచేసి పుస్తకాలుకొనని నిదర్శనాలు మా దృష్టికి వచ్చినవి. అలంపూరు తాలూకాలోని కొన్నిగ్రామాలలో ఇట్టి సంఘటనలు జరిగినవని మాకు వార్తలు వచ్చినవి. ఇతర తాలూకాలనుండి కూడ ఇట్టి వార్తలు మాకు చేరినవి. అందుచేత ఈ విధమైనచందాల వసూలుపైన సరియైన పర్యవేక్షణ ఉండుట అవసరము. జిల్లాలలో పాఠశాలల నిర్వహణకు సలహాలనిచ్చుటకు పిల్లల సంరక్షకులతోగూడిన కమిటీలు నెలకొల్పబడినవి. కాని మాకు చేరిన అనేక వార్తల ప్రకారము ఈ కమిటీలు సమావేశపరుచబడుటలేదని ఈ కమిటీల సలహాలు సరిగాపాటింపబడుట లేదని తెలియుచున్నది. ఈ కమిటీలు పేరునకు మాత్రమే అస్తిత్వము కల్గియున్నవని ఎందరో కార్యకర్తలు మాకు తెల్పినారు. కొన్నిచోట్ల అద్దెఇండ్లలో పాఠశాలలు నెలకొల్పబడియున్నవి. వీని అద్దెలను వసూలు చేసుకొనుటకై ఇంటి యజమానులు నానా వస్థలు పడవలసి వచ్చుచున్నదని మాకు వార్తలువచ్చినవి. ఉపాధ్యాయులకు ట్రెయినింగ్ అవకాశములు కల్పించుటలోగూడ ఉపాధ్యాయ వర్గాలలో అసంతృప్తి వ్యాపించి యున్నది. డెప్యుటేషన్ పద్ధతిగూడ ఉపాధ్యాయులలో తీవ్ర అసంతృప్తిని కలుగజేయుచున్నది. అనలు ఉద్యోగమొకచోట పని చేయుటొకచోట అను డెప్యుటేషన్ పద్ధతికి ఎంతత్వరగా స్వస్తి చెప్పిన అంత మంచిది. పిల్లల శరీర పరిశ్రమను గూర్చి, ఆటలనుగూర్చి మన పాఠశాలలు యీనాడు తగినంత శ్రద్ధ వహించుటలేదు. ఇది శోచనీయము.

మన పాఠ్య ప్రణాళికలను గూర్చి నాలుగుమాటలు చెప్పవలసి యున్నది. మన పిల్లలు చదువవలసిన పుస్తకములసంఖ్యను చూచినపుడు ఇదిపిల్లలపై భారము వేయునదిగ నున్నట్లు స్పష్టమగుచున్నది. ఉదాహరణకు నాల్గవతరగతి చదువు విద్యార్థి చదువవలసిన పుస్తకాలను కొనవలసిన పుస్తకాలను మూట గట్టినచో అది ఒక మనిషి మోతబరువు కాగలదిగా నున్నది. ఈబరువుతగ్గుట అవసరము. కొన్నివిషయాలలో ఇతర రాష్ట్రములలోని పాఠ్య ప్రణాళికకన్న మన రాష్ట్ర పాఠ్యప్రణాళిక ఎక్కువ బరువుగా నున్నది. ఉదాహరణకు మన మెట్రిక్యులేషన్‌లో గణిత శాస్త్రమును అభిమానముగా తీసుకొన్న విద్యార్థి ట్రిగ్నామెట్రికూడ చదువవలసి యున్నది. ఇతర రాష్ట్రములలో సాధారణంగా ట్రిగ్నామెట్రీ మెట్రిక్యులేషన్‌కోర్సులో నుండదు. అది ఇంటరుమీడియట్ లోనే ప్రారంభమగును. ఇది కెమిస్ట్రి విషయంలోగూడ వర్తించును. అందుచేత మన రాష్ట్రములో బాలబాలికలపై వయసు రీ నుండి హైస్కూలు తరగతుల వరకు మానసికముగా ఆర్థికంగా ఎక్కువ బరువు పడుచున్నది. దీనిని తగ్గించవలసిన అవసరము గలదు. ఇందువలన విద్యాప్రమాణముయొక్క స్థాయి అభివృద్ధి చెందగలదు.

మనకు స్వాతంత్ర్యమువచ్చి ఎనిమిది సంవత్సరములు కావచ్చుచున్నది. మనకు స్వాతంత్ర్యము రాక పూర్వము మన నాయకులు జాతీయ విద్యనుగూర్చి పదే పదే ఉద్ఘాటించెడివారు. అప్పుడు మన దేశంలోకొన్ని జాతీయ పాఠశాలలు కళాశాలలు స్థాపించుటకూడజరిగినది. కాని స్వతంత్రత వచ్చిన ఎనిమిది సంవత్సరాలలో మన శిక్షా ప్రణాళికమీద, విద్యావిధానం మీద తగినరీతిగా జాతీయతా ముద్రపడక పోవుట మిక్కిలి శోచనీయము. లక్ష్మణస్వామి మొదలియారు కమిటీ వారు తయారుచేసిన నివేదికలో భారతీయత మిక్కిలి తక్కువగా కన్పట్టుచున్నది. విజాతీయత మరియు విదేశీయతాప్రభావం ఎక్కువగా కన్పడుచున్నది. ఈ నివేదికనుగూర్చి మరొకసారి ప్రత్యేకముగా కొన్ని సంపాదకీయాలలో చర్చించగలము. హైద్రాబాద్ రాష్ట్రంలోని విద్యారంగములో అనేక "ఎక్స్‌పెరిమెంట్సు" జరిగినచాలా నష్టము కలిగినది, ఇప్పుడిప్పుడే మనము ఇతర రాష్ట్రాలస్థాయికి వచ్చుచున్నాము. అందుచేత క్రొత్త ఎక్స్‌పెరిమెంట్సు వలన నష్టము కలుగకుండునట్లు మనము జాగరూకత వహించవలసియున్నది.

ఆంధ్రశాసనసభ సమావేశం

కర్నూలులో వేడిమిదృష్ట్యా జూన్ చివరివరకు వేచియుండే సూచన

కర్నూలు, మార్చి 30

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి గోపాలరెడ్డిగారు నిన్న సాయంత్రం పత్రికా విలేఖరులతో మాట్లాడుచు రాబోవు శాసనసభ తొలి సమావేశానికి ఎప్పుడు ఏర్పాటు చేయాలి? అనే విషయాన్ని శాసన పరిశీలిస్తున్నానన్నారు. ఏప్రిల్ మూడో వారంలో అసెంబ్లీని సమావేశపరచాలా లేక అప్పుడు కర్నూలులో ఎండ తీవ్రంగా ఉంటుంది గాన చల్లబడిన తరువాత జూన్ మూడో వారంలో సమావేశపరచాలా అనేదే ఆయన పరిశీలిస్తున్నారు. ఎండాకాలంలో ప్రస్తుత శాసనసభ్యుల హాస్టలుడేరాలలో సభ్యులకు వసతికల్పించడం చాలకష్టమైనది.

ఏప్రిల్ మాసాంతంలో సమావేశం కావాలా లేక జూన్ మూడోవారానికి ముందుగా అని తన సహచరుల్ని, శాసనసభలోని వివిధ పక్షాల నాయకుల్ని తాను సంప్రదిస్తున్నట్లు కూడ గోపాలరెడ్డిగారు చెప్పారు. ఈ సంవత్సరం వాల్తేరులోమాత్రం అసెంబ్లీ సమావేశం జరగదని శ్రీ గోపాలరెడ్డి ప్రకటించారు.

గవర్నరుతో మంత్రుల సమావేశం

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి నిన్న ఉదయం గవర్నరు శ్రీ వేదవ్యాస రాజభవనంలో కలిశారు. ఆతరువాత మంత్రులందరూ కొండు గవర్నరుతో సమావేశమైనారు.

ఆర్థికశాఖను స్వీకరించిన శ్రీగోపాలరెడ్డి సెక్రటేరియట్‌లో ఆర్థికశాఖా కార్యదర్శి శ్రీ వి. శ. రావుతో 20 నిముషాలపాటు చర్చలు జరిపారు.

మద్రాసులోని ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలు

శ్రీ గోపాలరెడ్డి మంత్రివర్గాన్ని ఎదుర్కొంటున్న ముఖ్యాంశముప్రస్తుతం మద్రాసులోగల ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలను కర్నూలు తరలించే విషయమే కావచ్చునని తెలుస్తున్నది. ఈప్రశ్నను గతప్రకాశం మంత్రివర్గం కూడ పరిశీలించింది. కాని వివిధమైన చర్య అయి జాప్యానికి దారితీసిముందే ఆ మంత్రివర్గం పడిపోయింది.

గవర్నరు శ్రీవేద వ్యాసిడెంటు తరఫున పరిపాలనను నెరపిన సమయంలో ఈ విషయమై ఎట్టి నిర్ణయాన్నీ కైకొనక నూతన మంత్రివర్గ నిర్ణయానికి విడవడం జరిగింది.

శ్రీ గోపాలరెడ్డి మంత్రివర్గం యివ్వడీ సమస్యను పరిశీలిస్తున్నది. ఈ సమస్యా పరిష్కారానికిగాను ఆ యా కార్యాలయాలకు భవనాలను చేకూర్చడమేగాక ఉద్యోగులకు ఎన్నో యిండ్లను కూర్చడం అవసరం.

ప్రభుత్వ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలకు సంబంధించిన నీటి పారుదల ప్రణాళికలు, పారిశ్రామికాభ్యుదయ కార్యక్రమాలు, సమాజ విజ్ఞాన కార్యక్రమాలు తదితర విషయాలను కూడ మంత్రివర్గం పరిశీలించినట్లు తెలుస్తున్నది.

మరిద్దరు మంత్రులు

మరిద్దరు మంత్రులు నియామకాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యా; ప్రజారోగ్య, న్యాయశాఖల్ని శాస్త్రీయంగా యిప్పుడు ముగ్గురు మంత్రులు పైకొన్నారు. పట్టాభిరాం, బ్రహ్మశాస్త్రి కాంగ్రెసుహాయికమాండ్ ఆమోదంతో ఈ యిరువురి మంత్రుల నియామకం జరుగుతుందని తెలుస్తున్నది. శ్రీ పెద్ది రెడ్డి తిమ్మారెడ్డి, [గంధి పెంకటరెడ్డి నాయుడు [పశ్చిమ గోదావరి జిల్లా] గారలు నియమింపబడుతారని తెలుస్తున్నది.

విమాన ప్రమాదాలకు కారణం

పైలట్ల త్రాగుబోతుతనం కాదని శ్రీ జగజీవనరాం

న్యూఢిల్లీ, మార్చి 30

కమ్యూనికేషన్లమంత్రి శ్రీ జగజీవనరాం యీవేళ లోకసభలో తన డిమాండ్లపై చర్చసందర్భంలో సమాధానమిస్తూ చాలవరకు విమాన ప్రమాదాలు పైలట్ల త్రాగుబోతుతనంవల్ల జరుగుతున్నాయన్న అభిప్రాయాన్ని ఖండించారు

ఇటీవలగా పైలట్లు తనపద్దకురాయి వారంవత్సరాలపాటు వారిలో ఏకకాలిద్దరో తప్పుమిగిలినవారంతా త్రాగుడుఅలవాటు లేనివారేనని వారు తెలిపారని జగజీవన్ రాం అన్నారు.

అన్ని కోతతీర్మానాలు వీగిపోగా 84 కోట్ల డిమాండ్లు ఆమోదింపబడ్డాయి.

త్వరలోనే తాను బుక్‌పోస్టు రేట్లు సమస్యనుగురించి విచారించేనిమిత్తము పట్టిపర్ల ప్రతినిధులతోకూడిన ఒక కమిటీని నియమిస్తానని కూడా శ్రీ జగజీవన్‌రాం తెలిపారు.

రాష్ట్రాలకు ఆర్థిక సహాయం

30 సంవత్సరాల అప్పుగా యివ్వాలని కేంద్ర నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 30

పరదల నిరోధక్రకృషికిగాను రాష్ట్రాలకుచేసే ఆర్థికసహాయం 30 సంవత్సరాలఅప్పుగా యివ్వాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అప్పులు మొదటి 5 సంవత్సరాలలో వడ్డీ ఉండదు.

ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ నుల్లూరిభాగ్ నందా తన అధ్యక్షతలో జరిగిన కేంద్ర ఆహార కంట్రోల్ బోర్డు సమావేశంలో వెల్లడించారు.

జూన్‌లో ప్రధాని నెహ్రూ రష్యా ప్రయాణం

విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28

భారత ప్రధాని పండితజవహర్ నెహ్రూ సోవియట్ యూనియన్‌కు యీ సంవత్సరం జూన్ నెల మొదటిభాగంలో వెళ్ళుతున్నట్లు కేంద్రప్రభుత్వ విదేశ వ్యవహారాలశాఖ ప్రకటనవలన వెల్లడి అవుతున్నది.

ఈయేడాది వేసంగిలో భారత ప్రధాని నెహ్రూ సోవియట్ ప్రభుత్వాహ్వానాన్ని అంగీకరించి రష్యాకు వెళ్ళనున్నట్లు యీవరకే ప్రకటించబడింది.

ఇటీవల యీ విషయమై ఇరుదేశాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. చివరకు జూన్ నెలమొదటి భాగంలో నెహ్రూ రష్యాకు వెళ్ళేట్లు స్థిరపరుపబడింది.

నలుగురు పిల్లల దారుణ హత్య

కోయంబుత్తూరులో దొంగల చర్య

కోయంబుత్తూరు, మార్చి 30

రెండు, నాలుగు, ఆరేండ్ల వయస్సుగల ముగ్గురు బాలురు, 8 యిండ్ల వయస్సుగల బాలికను గతరాత్రి సాయంత్రం యిక్కడకు 5 మైళ్ళ దూరములోగల అప్పనాయికన్ పాలయంలో ఎవరో దారుణముగా హత్యచేసినట్లు యిక్కడికి వార్త చేరింది.

చిన్నస్వామిఅనే ఈ పిల్లల తండ్రి భార్యతమపిల్లల్ని తన ఇంటివిడచి మరికెళ్ళాడు. అప్పుడు దృఢగాత్రులయిన యిరువురు మధ్య వయస్కులు, పట్టి దొంగతనానికి పాల్పడినారు. పిల్లలు కేకలుపెట్టగా వారిని ఒక నీటి తొట్టిలో పారవేశారు. తల్లినికూడ ఆ తొట్టిలోనికి తోసి ఆమె 10 నవరత్నాల బంగారుగొలుసును అపహరించారు. చిన్నస్వామి వచ్చేసరికి పిల్లలుచనిపోయిఉన్నారు భార్యమైకురచివుంది కాని ఆమె తర్వాత కోలుకొన్నది. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

శివునికి స్త్రీ శిరస్సు నైవేద్యం

శివభక్తుల వికృత చర్య

పూనా, మార్చి 30

శివుని ప్రసన్నుని చేయడానికి గాను కొందరు 'భక్తులు' పూనా జిల్లా శివినిగ్రామంలో ఒక యువతి తలను నరికి దానికి నైవేద్యం పెట్టినట్లు పోలీసులకు చేరిన వర్తమానం ద్వారా తెలుస్తున్నది.

ఎవరో తెలియని కొందరు వ్యక్తులు 28 యిండ్ల వయస్సు గల ఒక స్త్రీని అడవిలోనికి తీసుకొని వెళ్ళి చీరతీసి తాము యిచ్చిన తెల్లని చీరను కట్టుకొనేటట్లు ఒత్తిడి చేశారు. ఆమె ముందు కట్టుకొని వున్న ఆకుపచ్చనిచీర కొక మూలిడి చెట్టుకు వ్రేలాడుతూ కనిపించినది. శివలింగానికి పూజచేయడానికి గాను ఈ స్త్రీ తలను శరీరం నుండి వేరుచేసి శివునికి నైవేద్యం పెట్టినట్లు తెలుస్తున్నది.

ఆమె ఆకుపచ్చని చీరగల చెట్టు క్రిందే ఆ స్త్రీ శరీరం తలకూడ ఉన్నవి. ఈ సందర్భంలో ఎవరూ అరెస్టు చేయబడలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (యు.పి.ఐ)

పోర్చుగీసిండియాలో వరిస్థితులు

రాజ్యసభలో ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 30

పోర్చుగీస ఇండియాలో అధికారులు ఆక్రమణలు ఎక్కువవుతుండగల సేనానివహాలను, మిలటరీ పరికరాలను ఆయుధాలను యిటీవలగా తెప్పించి బందోబస్తు అధికం చేసినట్లు భారత ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ఎ. పలియల్లా ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానమిస్తూ ప్రధాని నెహ్రూ పోర్చుగీసు ప్రాంతాల్లోని జాతీయోద్యమాలను అణచడానికే యీ సిబ్బంది హెచ్చింపు ఉద్దేశించబడిందని ఆయన అన్నారు.

ఇంతమాత్రాన ఇండియాకు భయమేమీ లేదనీ అయినా పరిస్థితులకు ఇండియా అన్ని ప్రయత్నాలు జాగ్రత్తపడి చేయగలదనియైనప్పేర్కొన్నారు. పోర్చుగీసిండియాలో ప్రజలపై దమనకార్యలు మితిమీరుతున్నట్లు వార్తలు వస్తూనే ఉన్నాయనియైన అన్నారు ఈ విషయాలు పోర్చుగీసు అధికారులకు ఆక్షేపణ పూర్వకంగా తెలుపబడినప్పటికి సంతృప్తికరమైన సమాధానమేమీ రాలేదనికూడా ఆయన అన్నారు. (యు. పి. ఐ)

బొంబాయి రాష్ట్రములో క్షామ పరిస్థితి

154 గ్రామాలలో ఉన్నట్లు ప్రకటన

బొంబాయి, మార్చి 30

రాష్ట్రప్రభుత్వం బెల్గాం జిల్లాలోని 37 గ్రామాలు, పూనా జిల్లాలోని 97 గ్రామాలలో క్షామ పరిస్థితులున్నట్లు ప్రకటించింది

రెవిన్యూశాఖ ఉపమంత్రి శ్రీ జస్టిస్ లీక్ కౌన్సిల్‌లో ఒక ప్రశ్నకు జవాబిస్తూ మొత్తం రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోని 368 గ్రామాలలో క్షామ పరిస్థితుల విషయం పరిశీలించబడినదన్నారు. నీటి సరఫరా, ఆహారధాన్యాల పంపకంవల్ల తదితర చర్యలు ఈక్షామ ప్రాంతాలలో చేయబడును

బంగారంపట్టుబడి

అలహాబాద్‌లో ఒకని అరెస్టు

అలహాబాదు, మార్చి 30

ఇక్కడ రైల్వే పోలీసులు కొన్ని గృహాలను సోదా చేసినారు. 15 వేల విలువగల బంగారాన్ని, నగీకరించి తరిగించని బంగారంతో తయారుచేసిన ఒక కంఠహారాన్ని స్వాధీనపరచుకొన్నారు. కొంత నగదు కూడా దొరికింది. ఈ సందర్భంలో ఒక వ్యక్తి అరెస్టుచేయబడినాడు.

ఒకటవ ఫిబ్రవరి 22 అర్ధరాత్రి ఎవరో కొందరు ఒక రైల్వేబోగీని బ్రద్దలు కొట్టి అందున్న ఒక పార్సెల్‌ను దోచారు. 154000 విలువగల బంగారాన్ని అపహరించిన విషయం ఈ సందర్భములో ప్రస్తావించడం అసందర్భం కాకపోవచ్చు.

రామాయణ కావ్యప్రాశస్త్యం

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గారి ఉపన్యాసం

సికింద్రాబాదు, మార్చి 29

సికింద్రాబాదు రైల్వేఎంప్లాయీస్ యూనియన్ వారు శ్రీ సీతారామాంజనేయ భక్తసమాజమును ఏర్పాటుచేసి సికింద్రాబాదు రైల్వే స్టేషనుకు సమీపములోనున్న రాంనగరులో మార్చి 25 తేదీనుండి శ్రీరామనవమి ఉత్సవాలు జరుపుకున్నారు.

మార్చి 28న సాయంత్రం జరిగిన ఉత్సవాలలో హయిదరాబాదు సమాచార పౌరసంబంధముల అసిస్టెంటు డైరెక్టరు శిరోమణి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు వాల్మీకి రామాయణాన్ని గూర్చి, అందులో వ్యక్తీకరింపబడిన భారత ప్రాచీన నాగరికతను గూర్చి ఉపన్యసించారు. సభకు అడ్వకేటు జనరల్ శ్రీ యస్. యస్. రాఘవన్ అధ్యక్షత వహించారు.

శ్రీ లక్ష్మణశాస్త్రిగారు ప్రసంగిస్తూ రామాయణం భారత ప్రాచీన నాగరికత దర్పణంవంటిదనీ, రామాయణంలోని కవితా సౌందర్యాన్ని కాళిదాసుతోనూ సంస్కృత కవులందరూ అనుసరించారనీ సర్వకాలాలకు రామాయణం మనోహర్షకమైన కావ్యమనీ వివరించారు.

అధ్యక్షులు శ్రీయస్. యస్. రాఘవన్ మాట్లాడుతూ రామాయణ విశేషములను ప్రస్తావిస్తూ జస్టిస్ చంద్రశేఖర్ అయ్యర్ వ్రాసిన రామాయణగ్రంథానికి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూగారి పీఠికను పేర్కొని సంస్కృత భాషను, భారతసంస్కృతిని నాగరికతను నిలబెట్టి నెహ్రూగారి రామాయణ మహాకావ్యాన్ని ప్రచారంచేయుటకు ప్రచారంలోకి తేవాలని అన్నారు.

ఈ ఉత్సవాల నిర్వాహకులలో ఒకరైన శ్రీ వి. వి నర్సింహాచార్యులు గారు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రసారస్వత పరిషత్తు

బాణామానంలో వివిధ కేంద్రాలలో పరీక్షలు

హయిద్రాబాదు, మార్చి 30

ఆంధ్రసారస్వత పరిషత్తువారి విశారద, ప్రవేశ, మాధ్యమిక, ప్రాథమిక పరీక్షలు వచ్చే జూన్ మాసములో వివిధ కేంద్రాలలో నిర్వహించబడును. పరీక్షరుసుం చెల్లించి దరఖాస్తు ఫారాలు నమోదుచేయడానికి తుదిగడువు 1955 ఏప్రిల్ 15. ఆకర్వాత ఏప్రిల్ మాసాంతం వరకు జరిమానాతో పరీక్షరుసుం స్వీకరించబడును. పరీక్షాతేదీ తరువాత ప్రకటించబడును.

ఇతరవివరములకు అభ్యర్థులు సమీప పరిషత్తు శాఖను లేక పరీక్షా కేంద్రాన్ని లేక ఆంధ్రసారస్వత పరిషత్తు కేంద్రకార్యాలయం, (బొగ్గులకుంట, హయిద్రాబాదు 1)ను సంప్రదించవలెనని కోరబడుతున్నారు.

కుష్ఠుక్షయవ్యాధులు

రాష్ట్రంలో చికిత్సా నడుపాయాలు

హైదరాబాద్, మార్చి 29

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులలో కుష్ఠువ్యాధి చికిత్సకైనల్సోన్ ఉపయోగింపబడుతున్నది. ప్రపంచ ఆరోగ్యసంస్థ సహాయంతో ఆటవిక ప్రాంతాలలో యాస్వ్యాధి నివారింపబడుతున్నది.

క్షయవ్యాధి వ్యతిరేక టీకాలు దాదాపు 5 లక్షల మందికి తీయబడినవి. 22 లక్షల మందికి క్షయరోగం ఉన్నదీ లేనిది పరీక్ష చేయబడినది. మలేరియా వ్యతిరేక ఉద్యమంకూడా విజయవంతంగా సాగుతున్నది. దీనిపై 9 లక్షల రూపాయలు వ్యయపరచబడుతున్నవి. [యు-పి-ఐ]

ఉపమంత్రిచే ఆరోపణల ఉపసంహరణ

న్యూఢిల్లీ, మార్చి 30

నేడు లోకసభలో పండిట్ ఠాకూర్ దాస్ భార్గవ అధ్యక్షతవహిస్తూ రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ రాజబహద్దూర్ లోకసభలోని ఒక కమ్యూనిస్టుసభ్యునిపైచేసిన ఆరోపణల్ని ఉపసంహరించుకోవలసిందిగా కోరారు.

అధ్యక్షుని కోరికపై ఉపమంత్రి సభ్యుడు శ్రీ నంబియార్ పైచేసిన ఆరోపణను ఉపసంహరించుకొన్నారు.

కల్దారు కరెన్సీలో స్టాంపుల అమ్మకం

హైదరాబాద్, మార్చి 30

1953 సంవత్సరపు హయిదరాబాదు నాణెములు, కాగితపు కరెన్సీ వివిధ నిబంధనల దృష్ట్యా 1955 ఏప్రిల్ 1వ తేదీనుండి హయిదరాబాదు రాష్ట్రములో చెల్లని నాణెములు చెలామణి కావు.

ఇప్పటికు రాష్ట్రంలో ఉపయోగంలోవున్న స్టాంపులనిలువను గాని లేక వర్గీకరణనుగాని ప్రభుత్వం మార్చలేదు. 1331 ఫసలీ హయిదరాబాదు స్టాంపుల చట్టం (4) 1324 ఫసలీ హయిదరాబాదు కోర్టు ఫీజులచట్టం (4, హయిదరాబాదు కరెన్సీలో స్టాంపుమ్యాటీ రీస్లను ఏర్పాటుచేసినంతవరకు అని ప్రస్తుత నిలువ ప్రకారమే ప్రస్తుత వర్గీకరణ ప్రకారమే ఉపయోగించబడుతూ ఉండగలవు.

రాష్ట్రం యొక్క అన్ని వర్గముల జుడిషియల్ స్టాంపులు, నాన్ జుడిషియల్ స్టాంపులు హయిదరాబాదు కరెన్సీలో నాణెముల యొక్క అనలువిలువ ప్రకారమే కల్దారు కరెన్సీలో విలువకు తుల్యమైన రేటుకు అమ్మబడును. ఏ సందర్భంలోనైనా ఈ విషయంలో మినహాయింపు చెల్లించవలసివస్తే 1953 సంవత్సరపు హైద్రాబాదు కరెన్సీ డీమానిటైజేషన్ (కాన్సిక్వెన్షియల్ అండ్ మిసిలేనియస్ ప్రొవిజన్సు) చట్టంలోని 3 వ సెక్షను ననుసరించి చెల్లించవలసిన మొత్తం మీద కానీ వరకు తగ్గించబడుతుంది.

రేడియో రంగస్థల నాటక ప్రసారాలు

హైదరాబాద్, మార్చి 30

హైదరాబాద్ రేడియో కేంద్రం ప్రసారమౌతున్న ప్రత్యేక కార్యక్రమాల సందర్భంగా గౌరవరాష్ట్రపతి శ్రీ బందా కృష్ణకలింగేశ్వరరావు బృందంవారు శంకరేశ్వరమాహాత్మ్యం అను స్టేజి నాటకపు రేడియో అనువరణను రంగస్థలంపై ప్రదర్శించి, ప్రసారం చేశారు. రేడియో స్టేషనులో ప్రత్యేకంగా నిర్మింపబడిన రంగస్థలంకండి ప్రత్యేకాహ్వానితుల సమక్షంలో యీ ప్రసారం జరిగింది. ముఖ్యులు శ్రీ కృష్ణారావు, [illegible] రులు, పలువురు రచయితలు, శ్రోతలు ఆర్టిస్టులు యీ సందర్భానికి [illegible] రయ్యారు.

గురువారం రాత్రి [31 వ తేదీ] 9.35 నుండి తిరిగి కనకలింగేశ్వరరావు బృందంవారి చిత్ర నలీయం నాటకాన్ని రంగస్థల ప్రదర్శనంతో పాటు ప్రసారం చేస్తారు.

ఫజులలీ కమీషన్ ముందు ప్రదర్శనలు

మౌంటాబు స్టేషన్‌లో —

అహ్మదాబాద్, మార్చి 30

నిన్న రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సభ్యులు రైలులో ఇక్కడికి వచ్చినప్పుడు ఉద్రిక్తులైన ప్రజానుమాలు కేకలుపెడుతూ ప్రదర్శనలు జరిపారు. ఆనం రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ సభ్యులున్న బోగీ వద్దకు చేరి వారిపై పూలువిసరి నినాదాలుచేశారు, ఈవార్త స్థానికపత్రికల్లోవడింది.

పోలీసులు బోగీకు కలిపించుకోవలసి వచ్చింది. వివరము ఫజులలీ కమిషన్ సభ్యులు పోలీసు రక్షణతో తమ కొరకేర్పాటైన కార్లవద్దకుచేరి నరాసరి మౌంటాబుకు వెళ్ళారు.

ఇంతకుపూర్వం రాజస్థానీ ప్రచారకులు కొన్ని ఊరేగింపులను తీశారు. రాజస్థాన్‌లోని వెయ్యిమంది ఆదివాసులను తెచ్చి వీరు ప్రదర్శనలు జరిపారు.

చెరకుసమస్యతీరేఅవకాశం

హైదరాబాద్,

నిజాం సుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంటువారు 1955-56 సీజన్ చెరకు తీసికొనుటకు నెలవరకు కాంట్రాక్టులు చేసికొని జనవరిలోపెట్టిన చెరకుకుతరియు మోడమును కాంట్రాక్టు చేయలేదు. అందున చెరకుఉత్పత్తిదారుల సంఘ సభ్యులు ప్రభుత్వ సహాయము కోరగా అందులకు ప్రభుత్వము కోర్కెమంజూరుగా జేసుకొని ఫ్యాక్టరీవారు మిగిలినచెరకును కాంట్రాక్టు చేసుకొనుటకు కావలసిన సహాయము చేసెదమనియు చెరకు కాంట్రాక్టు చేసు

నేటిరాత్రి నేటిరాత్రి

కమల్ ప్యారడైజ్

హయిద్రాబాదు. సికింద్రాబాదు.

చక్రియా బిడుదులు.

Trupix

ముఖ్యమైన యిద్దరు స్నేహితులు

కవిరాజ్ యన్. యన్. సేన్సువారి సిద్ధమకరధ్వజ

ఇది తయారుచేయుటలోను మరియు పని చేయుటలోను మిక్కిలి శ్రేష్ఠమైనది. అనుపానభేదములో అన్ని రకముల వ్యాధులు కుదురును. నరములకు బలము, మెదడును అభివృద్ధి పరచుటలో అమోఘమైనది కవిరాజ్ యన్. యన్. సేన్సు [illegible] అరిష్ట.

దుర్బలమై మెదడు బలహీనత, సంతోషము లేకపోవుట, వ్యాకులమువల్లకలుగు నిష్ప్రయోజనము, ఎక్కువ పనిచేకలుగు ఆయాసము మొదలగువాటిని నిర్మూలించుటలో ఖ్యాతిచెందిన దివ్యౌషధము. అతి విరేచనములను హదిర్చి [illegible] అభివృద్ధిచేయును.

కవిరాజ్ యన్. సేన్ అండ్ కంపెనీ.

18/1, 19, లోయర్ చిత్పూరురోడ్ కలకత్తా- 1.

నేటిరాత్రి 3 వ వారం నేటిరాత్రి

మ్యూజికల్ పిక్చర్సు

'యాస్ మస్'

తారలు: వైజయంతిమాల, సురేష్, జయంత్, మారుతి.

అశోక్ టాకీస్

హయిద్రాబాదు.

CIMA రాజశ్రీ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

అనార్కలి, నాస్తిక్ కంటె చాల గొప్పది.

ఫిల్మిస్థాన్ వారి "'నాగిన్"

తారలు.- వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్ జీవన్, ముబారక్.

దిల్‌షాద్ దీపక్ మహల్

హయిద్రాబాదు. హయిద్రాబాదు.

1-4-55 తేదీ నుండి ఈ చిత్రము దిల్‌షాద్‌లోనే నడచును.

ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్సు(ఇండియా) లిమిటెడ్ బెంగుళూరు.

నేటిరాత్రి నేటిరాత్రి

వాహినీవారి

'బంగరుపాప'

తారాగణం:- యస్. వి. రంగారావు, జగ్గయ్య, రామశర్మ, రామన్నపంతులు, రమణారెడ్డి, కృష్ణకుమారి, జమున, విద్యావతి. హేమలత, సీతాకుమారి.

నిర్మాత దర్శకులు.- బి. యన్. రెడ్డి.

సాగర్ ప్యారమౌంట్

హైద్రాబాదు. సికింద్రాబాదు.

[Trupix.] విజయా రిలీజ్.

కింగ్‌కోఠీలో నిర్బంధితుల కేసు

పోలీస్ దర్యాప్తును ఆపివేయుటకు స్టే ఆర్డర్

హయిద్రాబాద్, మార్చి 29

హయిద్రాబాద్ రాజప్రముఖ్ నిజాంయొక్క జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోదాలో థాన్‌బహద్దర్ కె. బి. కారావూర్‌వాలా హయిద్రాబాద్ నగరడిస్ట్రిక్టు మెజిస్ట్రేటునిన్న ఒకదినం స్థానిక న్యాయవాది బి. జి. కేస్కార్ ఫిర్యాదును విచారింపవలసినదిగా నగర పోలీస్ కమీషనర్ జరిపిన ఉత్తర్వుపై హయిద్రాబాద్ హైకోర్టులో రివిజన్ పిటీషన్ పెట్టుకొన్నాడు. న్యాయవాది కేస్కార్ నిజాంయొక్క స్వంతభవనమగు కింగ్‌కోఠీలో పలువురు పౌరస్వాతంత్ర్యాలు ఇవ్వబడకుండా బానిసలుగా వారి అభీష్టాలకు విరుద్ధంగా బందీలో ఉంచబడినటుల ఫిర్యాదు చేశాడు.

జస్టిస్ సాదత్ అలీఖాన్ జస్టిస్ జగన్‌మోహన్‌రెడ్డి గారలతో కూడుకొన్న హైకోర్టు డివిజన్ బెంచి శేషజీ పరగణ పోలీస్‌వారు దర్యాప్తు చేయడాన్ని ఆపివేయవలసినదిగా ఆదేశించింది. రేపు రివిజన్ పిటీషన్ విచారణకు రాగలదు. (ఎ.ఎన్.ఎస్)

వారపత్రిక నిర్వహణ

మధ్యప్రదేశ్ గవర్నరు అభిప్రాయం

హయిద్రాబాదు, మార్చి 28

దినపత్రిక నిర్వహణకన్న వారపత్రిక నిర్వహణ మిక్కిలి భారమైనదని ఇందుకొక్కటి తీసుకున్నా మధ్యప్రదేశ్ గవర్నర్ డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు అభిప్రాయంవెల్లడించారు. దిన పత్రికకు ధనస్తోమత ఎక్కువ అవసరమైతే వారపత్రికకు అనుభవము తెలివితేటలు ఎక్కువ అవసరమని ఆయన అన్నారు.

హయిద్రాబాదునుండి వెలువడుతున్న క్రొత్త ఇంగ్లీషు వారపత్రిక 'దిన్యూఅవుట్‌లుక్' కు సందేశము పంపుతూ పట్టాభిసీతారామయ్యగారు పై అభిప్రాయం వెలిబుచ్చారు.

కోర్టు స్టాంపులు

హైద్రాబాద్, మార్చి 29

1955 ఏప్రిల్ మొదటి తేదీనుండి హోలీ నాణెము అధికారయుతమైన నాణెముగా చెల్లుటలేదు. ఐనను ప్రభుత్వము కోర్టుఫీయు రెవెన్యూస్టాంపుల మార్చుటలేదు. ఇవి హైద్రాబాద్‌కోర్టు ఫీజుదట్టం హైద్రాబాద్ స్టాంపులచట్టంలో మార్పులు తేబడే వరకు చెలామణిలో ఉంటవి. వీటి ధరలు హోలీలో ఉన్నా వానికి సమానమగు ఐ. జి. లో పైకంతీసుకొన బడుతుంది, స్టాండర్డ్ల మారకంరేటు ప్రకారం. [యు. పి. ఐ.]

హిందీ ప్రచార సంఘము

హైద్రాబాద్, మార్చి 30

హయిద్రాబాదు హిందీ ప్రచార సంఘం కార్యకర్త శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారు ఇట్లు విజ్ఞప్తి చేయుచున్నారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభకు శాఖగా ఏర్పడి ఈ హయిద్రాబాదు హిందీప్రచారసంఘం నాలుగు సంవత్సరాలనుండి హయిద్రాబాదు రాజ్యాంగంలో హిందీప్రచారం చేయుచున్నది. ఈ సంస్థకరఫున గుల్బర్గాలో కన్నడ ప్రాంతీయ కార్యాలయము, కరీంనగర్‌లో మహారాష్ట్ర ప్రాంతీయ కార్యాలయం వెలకొల్పబడినవి. రాజ్యమందంతటా పరీక్షా కేంద్రాలూ, హిందీ ప్రేమికులందరూ ఏర్పడి ప్రాంతీయ భాషల సహాచర్యంతో హిందీప్రచారాన్ని నడిపిస్తున్నది.

ఈ సంస్థను నిర్వహించడానికి గడచిన మూడు సంవత్సరాలనుండి ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పడి పనిచేస్తున్నది. శ్రీ స్వామీ రామానందతీర్థగారు కమిటీఅధ్యక్షులు, డా॥ మేల్కోటే, డా॥ ఎం. చెన్నారెడ్డిగారలు ఆకమిటీకి పాధ్యక్షులు కొద్దిరోజులలోనే ఈ సంస్థ సాధించినకార్యాన్ని దూరి దక్షిణ భారత హిందీప్రచారసభ కార్యవర్గం వారు ఇతర ప్రాంతీయ శాఖలవలెనే హయిద్రాబాదుశాఖనుస్వతంత్రసంస్థ గాగూడాపొందించుటకు నిర్ణయించినారు. అందుకై ప్రత్యేకంగాపిలువబడినదక్షిణ భారత హిందీప్రచారసభ కార్యవర్గ సమావేశానికి పత్యేకాహ్వానంపై శ్రీ రామానందతీర్థగారు, శ్రీ ఆంజనేయశర్మగారు హాజరైనారు. హైద్రాబాదు శాఖ నిర్వహణకు ఒక నియమావళి కూడా అంగీకరించబడినది. రాబోవు మేనెల 22 వ తేదీన మొదటి సర్వసభ్యసమావేశం హయిద్రాబాదులో జరుగగలదు. ఆ సమావేశంలో కార్యనిర్వాహకవర్గం ఎన్నుకొనబడగలదు. ఏప్రిల్ నెల 30 వ తేదీలోపల సభ్యులను చేర్పించు గడువు పూర్తికాగలదు. హిందీ భాషాభిమానులు ఎక్కువమంది సంస్థలో సభ్యులుగా చేరి హిందీప్రచారకార్యానికి తోడ్పడవలెనని ప్రార్థించుచున్నాము.

ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షలు

హైద్రాబాద్, మార్చి 29

ఆంధ్రసారస్వత పరిషత్తు పరీక్షా కార్యదర్శిగారిలా తెలియచేయుచున్నారు.

1955 జనవరినెలలో జరిగిన ప్రాథమిక, మాధ్యమిక, ప్రవేశ పరీక్షలలో అనుత్తీర్ణులై పునఃపరిశీలనకు తుల్యము చెల్లించిన అభ్యర్థుల సమాధాన పత్రములు 26-3-55 వ తేదీనాటి పరీక్షల నిర్వహణసంఘమువారిచే పరిశీలింపజేసి ఫలితాలు ఆయా అభ్యర్థులకు నేరుగా తెలుపబడినవి.

పై పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల విజయపత్రాలు మేనెలలో పిదుపల చేయబడును.

ఈసంవత్సరం జూన్ నెలలోజరుగనున్న ప్రాథమిక, మాధ్యమిక, ప్రవేశ, విశారద పరీక్షలకు కొన్ని శాఖల కార్యకర్తలు అభ్యర్థి పత్రాలు తెప్పించుకొని అభ్యర్థులను చేర్పించుటకు ఉత్సాహముతో కృషిచేయుచున్నారు. మిగతా అన్నిశాఖలకు రిజిష్టరు పోస్టు ద్వారా అభ్యర్థి పత్రములు విడుదల చేయబడుచున్నవి.

పరీక్షా తుల్యములు, పూరింపబడిన అభ్యర్థి పత్రములు 30 వ ఏప్రిల్‌లోగా ప్రధాన కార్యాలయమునకు అందజేయుటకు సమయము పొడిగించబడినది. ఆ తదుపరి మే 10వ తేదీవరకు నిలంబన తుల్యము ప్రతి అభ్యర్థి పత్రమునకు 0-8-0 చొప్పున అదనముగా పంపినచోగాని స్వీకరింపబడదు.

ఈ సమయము మీరినపిదప ఏ పరిస్థితిలోను తుల్యములు అభ్యర్థి పత్రములు స్వీకరింపబడవు.

ఇందుకు పరిషత్తు శాఖా కార్యకర్తలు సహకరించి అధిక సంఖ్యలో అభ్యర్థులను చేర్పించుటకు కృషిచేయుదురని విశ్వసించుచున్నాము.

ఫిబ్రవరి నెలలో నగరంలో 2244 జననాలు

హైద్రాబాద్, మార్చి 30

1955 ఫిబ్రవరినెలలో హయిద్రాబాదు మునిసిపాలిటీ పరిధిలో 2244 జననాలు 301 మరణాలు సంభవించినవి. ఉస్మానియా మరియు విక్టోరియా జనానా ఆసుపత్రులలో ఎక్కువ జననాలు జరిగినవి.

స్థానిక సంస్థల ఫెడరేషన్

మే నెలలో మహాసభ జరుపవలసిన కార్యవర్గనిర్ణయం

హైద్రాబాద్, మార్చి 30

అఖిలహైద్రాబాద్ స్థానిక సంస్థల ఫెడరేషన్ కార్యవర్గసమావేశం గత రోజు సాయంత్రం కాదిరూపస్టేషన్ రోడ్డులోని కార్యాలయంలో ఫెడరేషన్ అధ్యక్షులు పద్మశ్రీ మహమద్ పాజిహుసేనుఖాంరావుగారి అధ్యక్షతన సమావేశమైనది.

వివిధజిల్లాబోర్డులు, నగర మునిసిపాలిటీలు, పట్టణ కమిటీలకు ప్రాతినిధ్యంవహించే సభ్యులు సికింద్రాబాద్ మేయర్ శ్రీ ఎస్. ఆర్. వెంకటేశంగారితోసహా ఈ సమావేశానికి హాజరయినారు.

ముందుగా అధ్యక్షులు ఫెడరేషన్ యింతవరకుజరిపిన కృషిని సమీక్షించి అది రాష్ట్రమంతటా స్థానిక అధికారులకు తోడ్పడడానికిగాను యింకను కృషిసల్పుకుందన్నారు. క్రమక్రమంగా స్థానికసంస్థలకు దేశంలోగొప్పప్రాధాన్యమువస్తున్నదనిఆయనన్నారు. సమాజభవిష్యదవస్థ లో స్థానికసంస్థలుముఖ్య పాత్రను నిర్వహించవలసి వున్నదని ఆయనన్నారు.

అధ్యక్షుడుతనవ్రసంగాన్నిముగిస్తూ స్వార్థప్రయోజనాలను పార్టీ విభేదాలను విస్మరించి ప్రజల సంక్షేమానికి కృషిచేయవలసిందిగా ఎన్నికైన సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

ఈ కమిటీఫెడరేషన్ కార్యకలాపాలపై ప్రధానకార్యదర్శులు శ్రీ ఎస్. భోజరాజ్, బొజ్జంనర్సింహులుగారలనిచేదికనుకూడ విన్నది.

అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. వెంకటేశంను ఉపాధ్యక్షులలో ఒకరిగా నామినేట్‌చేసి ఫెడరేషన్ నిత్య కార్యక్రమాన్ని ప్రధాన కార్యదర్శులతో ప్రసంగించి నిర్వహించడానికి అధికారమిచ్చారు.

1955 మే లో సర్వసభ్యసమావేశాన్ని జరుపడానికి నిర్ణయించి ఫెడరేషన్‌కు మిగిలిన స్థానికసంస్థల్ని సభ్యులుగా చేర్పించే పనిలో నిమగ్నం కావలసిందిగా ప్రధానకార్యదర్శులిరువురు

స్థానికసంస్థల ఆర్థికవ్యవస్థపై ఉపయుక్తమైన సూచనలు సిఫార్సులుగల పత్రముల దర్యాప్తుకమీషన్ నివేదికను ఆహ్వానిస్తూ కమిటీ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని చేసింది. కమీషన్ సిఫార్సుల్ని అమలుజరుపవలసిన అవసరాన్ని తెలియజెప్పడానికి రాష్ట్రస్థానిక స్వపరిపాలనామంత్రి శ్రీ గోపాలరావు ఎక్బోటే అధ్యక్షకార్యదర్శులు కలవాలని శ్రీ ఎస్. భోజ్‌రాజ్ ప్రతిపాదించిన ఈ తీర్మానం తీర్మానించింది.

పిడిఎఫ్. సభ్యునికి స్పీకర్ మందలింపు

హయిద్రాబాదు, మార్చి 30

నేడు రాష్ట్రశాసనసభకు అధ్యక్షత వహించిన శ్రీ వందనగౌడ అధ్యక్షునిపై విధిపతుయిన వ్యాఖ్యచేయరాదని ఒక పిడిఎఫ్. సభ్యుని మందలించారు.

శ్రీ కె. వెంకటరామారావు (పిడిఎఫ్) ఇంతకుముందు స్పీకర్ దృష్టిని ఆకర్షింపలేకపోయి ప్లానింగ్, అభివృద్ధి మంత్రిత్వశాఖ పద్దులపై మంత్రి డా॥ చెన్నారెడ్డిగారు చర్చకు సమాధానము ఇవ్వడానికి లేచినప్పుడు లేచిమాట్లాడగోరారు.

సమయంలేదని చెప్పి, అధ్యక్షుడు అనుమతి నిరాకరించారు.

కేవలం ముందుబెంచీలలో కూర్చున్న వారికే మాట్లాడే అవకాశం యివ్వడం, వెనుక బెంచీలవారు అధ్యక్షుని కంటపడకపోవడం గత కొద్ది రోజులుగా తన అనుభవమని సభ్యుడు అన్నాడు.

డిప్యూటీ స్పీకర్ సభ్యునిఆరోపణ సరికాదని చెప్పి ఉపసంహరించుకొనమని కోరారు. ఈ ఆరోపణకు అధ్యక్షుడు కించపడితే ఉపసంహరించుకొంటానని సభ్యుడన్నారు.

మంత్రి చెన్నారెడ్డిగారు ఢిల్లీ ప్రయాణం

హయిద్రాబాద్, మార్చి 29

మార్చి 31వ తేదీసాయంత్రం 8-25 గంటలకు వ్యవసాయ ప్లానింగ్‌మంత్రి డా॥ చెన్నారెడ్డిగారు భారత వ్యవసాయ పరిశోధకసంస్థ సువర్ణోత్సవ సందర్భంలో ఢిల్లీ వెళ్ళుతున్నారు. వీరు ఏప్రిల్ 9వ తేదీన హయిద్రాబాద్‌కు రాగలరు. (ఎ-ఎన్-ఎస్)

పిల్లల సంక్షేమానికి కార్పొరేషన్ కృషి

ఫిబ్రవరినెల కార్యకలాపాలు

హయిద్రాబాదు, మార్చి 30

8483 మంది పిల్లలకు పాలు, 6895 మంది పిల్లలకు క్షీరాన్నము మునిసిపల్ పిల్లల సంక్షేమకేంద్రాలు ఆరింటిలోను ఫిబ్రవరినెలలో సరఫరాచేయడం జరిగింది.

మటుంబసహక క్లినిక్‌లలో 20 పాత కేసులుగాక 40 క్రొత్త కేసులు పరీక్షించబడినవి.

1955 ఫిబ్రవరిమాసానికి జారీచేయబడిన మునిసిపల్ కార్పొరేషన్ ఆర్డినెన్స్ ఇంకను యీ విషయంగా తోడ్కొన్నది. "కార్మిక సంక్షేమ కేంద్రాలలో 422 మంది పిల్లలు హాజరవుతున్నారు, 69 మందితల్లులకు పాలు క్షీరాన్నము సరఫరాచేయడంజరిగింది. వైద్య సలహాపై పోలియోబిడుగుర్లు కార్మిక క్వార్టర్సుకు 1369 సార్లు సందర్శించాం. 88 మంది తల్లులు, 468 మంది పిల్లలకు చిన్న చిన్న చికిత్సలు, 3555 సార్లు పిల్లలకు స్నానాలుచేయించడం జరిగింది.

"ఈ నెలలో మునిసిపల్ డిస్పెన్సరీ 1558 కేసులకు చికిత్సచేసింది. 1351 మందికిమాత్రం మక్కలు బాకనంచేయబడినవి. 21 మంది ఔట్ పేషెంట్లుగాక మునిసిపల్ మధ్యమికిత్సాలయంలో 52 మందిరోగులకుచికిత్స చేయడంజరిగింది. 24 ప్రాంతాలలో క్రిమిహారులు చల్లబడినవి. దోమల్ని నిరోధించి మలేరియాను అరికట్టేందుకుగాను 719 పాములు డి.డి.టి., 45 పాములు గామాక్సీన్, 80 పాములు మెలాథియన్ పౌడర్ ఉపయోగించబడినవి.

ప్లేగువ్యాధినిరోధానికిగాను 38,867 ఎలుకలు పట్టబడి, 12443 గృహాలకు ఎలుకల బారినుండి తప్పించి, 1,25,853 ఎలుక కన్నాలుమూయడం జరిగింది.

కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలి

కాంగ్రెసు వాదులకు శ్రీ వి. బి. రాజు ఉద్బోధ

నల్లగొండ, మార్చి 30

మాజీ ఉప్పు శ్రీ వి. బి. రాజు మిర్యాలగూడ నుండి హైద్రాబాద్‌కు తిరిగివస్తూ నల్గొండ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.

కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగాలని ఆయన కాంగ్రెసు వాదులకు ఉద్బోధించారు. ఆంధ్రలో తాడుయిటీ పలు జరిపిన ఎన్నికల ఉద్యమం నుండి తాను చాల నేర్చుకొన్నానని, అస్సాంలోని సంస్థాగత కృషిని పరిశీలించడానికి త్వరలో అస్సాం వెళుతున్నానని రాజుగారన్నారు. తాను అధికారానికి పాకులాడనంతకాలం సంస్థాగతకృషి చేయకుండా తననెవరూ అడ్డుకొనలేరన్నారు.

శిక్షణ కేంద్రాల ప్రాముఖ్యమును పేర్కొని ప్రతిజిల్లాలోను ఒక శిక్షణ కేంద్రముండాలని అన్నారు. ఈ విషయంలో ముందడుగు వేయాలని జిల్లా కాంగ్రెసు సంఘాల అధ్యక్షుల్ని కోరారు. (యు.పి.ఐ)

కార్మికులకు ప్రభుత్వ భీమా పథకం

పనివారలకు శ్రీ టి. ఆంజయ్య విజ్ఞప్తి

హైద్రాబాద్, మార్చి 30

రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ టి. ఆంజయ్య పనివారల స్టేట్ ఇన్సూరెన్సు ప్రణాళిక అమలుకు పూర్తిగా సహకరించవలసిందిగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఆంజయ్య యిలా పేర్కొన్నారు: "అనుకూలులు, రోగగ్రస్తులూనైన ఫ్యాక్టరీ పనివారలకు ఈ ప్రణాళిక వైద్య మరియు రొక్కపు సహాయాన్ని చేస్తుంది. 12 డిస్పెన్సరీలు, మూడు దఖ్ఖాఖానాలే కార్యాలయాలు ఈ విషయమై స్థాపించబడినవి. ప్రభుత్వం ప్రారంభించబోయే ఈ ప్రణాళిక కుటుంబాలకు వైద్యచికిత్స మున్నగు సౌకర్యాలను కలిగించును. హైద్రాబాద్ రాష్ట్రంలో ఈ ప్రణాళికను అమలుజరపడానికి ఆలస్యం కూడదు. దీనిని వెంటనే అమలు జరపాలి రిజిస్ట్రేషన్‌కృషి అప్పుడేప్రారంభమైనది. పని పనివారి విషయంలోను డిక్లరేషన్ ఫారాలను పూర్తిచేయాలి. ఈ విషయములో అధికారులతో సహకరించి పనిని తొందర చేయవలసిందిగా కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

వాడేయ్యవ్యాపారులు

గుల్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

(కర్టాలు రేట్లు)

హైద్రాబాద్ 30-3-1955

120 కేజీల బస్తా ఒక్కంటికి

వరి	140-0-0	145-0-0
సెనగ	23-0-0	26-8-0
కొత్తి బియ్యం	32-8-0	37-0-0
నిండ్లు	35-0-0	37-0-0
సాంబల్లగొత్తి	39-0-0	40-0-0
సాంబల్లు	50-0-0	56-0-0
యాలలు	22-0-0	25-0-0
గొట్టె బియ్యం	32-0-0	33-0-0
కందులు పెద్దవి	22-8-0	24-4-0
కందులుచిన్నవి	20-0-0	20-10-0
మినుములు	34-0-0	35-12-0
లంకలు	19-0-0	-0-0
సెనగలు	21-8-0	22-5-0
ఉలవలు	13 8-0	14-0-0
వెల్లం	25-0-0	31-0-0
తెల్లగొన్నులు	18-8-0	20-0-0
పెసర్లకాయలు	95-0-0	125-0-0
ఉల్లిగడ్డ కొత్తది	7-0-0	10-0-0
చింతపండు	28-0-0	33-0-0
జీలకర్రలు	21-0-0	21-8-0
తెల్లనువ్వులు	53-0-0	58-0-0
ఇలాతివులుకచిన్నది(నం॥13)	32-4-0	
బోధన కర్రలు (నం॥13)	88-8-0	
ఆముదాలు	24-8-0	24-12-0
పెద్దకందిపప్పు	33-0-0	34-0-0
చిన్న కందిపప్పు	27-8-0	28-8-0
కనగపప్పు	29-0-0	30-0-0
పెసరపప్పు	38-0-0	39-0-0
మినుపపప్పు	55-0-0	56-0-0
బంగపిండి	28-0	27-8-0

16 శేర్ల మణుగు

ధనియాలు	7-8-0	8-0-0
మెంతులు	8-0-0	8-8-0
జీలకు	3-8-0	4-0-0

పరీక్షా కేంద్రంపై విద్యార్థుల దాడి

లక్నో, మార్చి 30

అలాంగర్ వద్ద ఒక ఇంటర్మీడియట్ పరీక్షాకేంద్రంపై సాయుధులైన 50 మంది విద్యార్థులు దాడిచేసినట్లు తెలుస్తున్నది.

అభ్యర్థులకు ఇంగ్లీషు పరీక్షాపత్రంలోని ప్రశ్నలకు జవాబులు డిక్టేట్ చేయాలని ఈ విద్యార్థులు కోరారు.

అయినా ఈ విద్యార్థులు తమవ్యక్తిగతంలో కృతకృత్యులు కాలేదు. అధికారులు పోలీసుసహాయాన్ని కోరగా పారిపోయి వచ్చివేశారు.

(యు- పి- ఐ)

భక్తజయదేవ నాటకప్రదర్శన

సికింద్రాబాదు, మార్చి 30

సికింద్రాబాద్ కన్యకా పరమేశ్వరి వారు ఏప్రిల్ 3 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు రాజేశ్వర్ టాకీస్‌లో శ్రీ భట్టిప్రోలుజయరామారావుగారుప్రణీత 'భక్తజయదేవ' నాటకాన్ని ప్రదర్శిస్తారు.

ఈ నాటకంలో వి. సులోచన, ఎం. లక్ష్మీనారాయణ మున్నగువారు పాల్గొంటారు. నృత్యగీతాలతో నిండి ఉన్న ఈ నాటకం కన్యకా పరమేశ్వరి సహాయార్థం ప్రదర్శింపబడుతున్నది.

12 శేర్ల మణుగు

అల్లం	6-0	6-8-0
యాలిగడ్డ	1-12-0	4-0-0
వల్కూరాకు	9-2-0	

40 శేర్ల మణుగు

నెయ్యి	100-0-0	110-0-0

ఈ ప్రకారము ఈరోజు అంజనధరలు బ్రాయించినాము. గిట్టినవర్కులు కంపవచ్చును. తెప్పించుకోవచ్చును

అమ్మకమునకు

(1) సెకండ్‌హ్యాండు హ్యాండ్‌ప్రెస్సు- డెమ్మీసైజు.
(2) " " కార్డుబోర్డు కట్టింగుమిషన్.
(3) " " యువరి వేయిమరుమిషన్ 1/2 టన్ను
(4) " " రూలింగు మిషన్.
(5) " " ఫ్లాట్‌బెడ్ ప్రింటింగ్ మిషన్ డబల్ డిమ్మీ- బ్రెమ్నర్ మేకర్.
(6) " " ఇంగ్లీషు కేసులు.

పై వస్తువులను ఈ కార్యాలయములో చూచికొని బేరమాడవచ్చును.

మేనేజరు

గోలకొండ పత్రిక.

రేపే 3-30 గం॥ గొప్ప విడుదల.

ఇతరులు తన కోర్కెలకు లొంగునట్లు చేయునటువంటి మందును కనిపెట్టిన ఒక డాక్టరు యొక్క గాథ.

షేక్ ముక్త్యార్సువారి

'మంగు'

తారలు: షేక్‌ముక్త్యారు, నిగారు, ముఖిరి, అన్సారి, శీలరమణి.

దర్శకత్వం:- యస్.ఎ. అన్‌సారి. సంగీతం. ఓ.పి. నాయర్.

జమ్‌జుద్‌మహల్ టాకీస్,

హయిద్రాబాదు.

శ్రీ సి సీ కార్పొరేషన్ రిలీజ్.

Trupix

రేపే 3-30 గం॥ గొప్ప విడుదల.

యమ్. ఆర్. భక్రివారి

షాం బెహరామ్

తారలు.- ఆసామాతుల్, మహిపాల్, సుందర్, హీరాలాల్, తివారి.

దర్శకత్వం:- నసూభాయ్ వకీల్

సంగీతం:- హన్స్‌రాజ్ బెహల్

ప్యాలెస్, హయిద్రాబాదు.

హాసా పిక్చర్సు 143 రాష్ట్రపతి రోడ్ సికింద్రాబాద్ రిలీజ్

(Trupix)

హిందీ ప్రచారసభ

విశారద, భూషణ

పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మార్చి 28

గత ఫిబ్రవరి మాసం లో జరిగిన హిందీ ప్రచారకసభవారి విశారద పరీక్షలో ఈక్రింద నెంబర్లుగలవారు ఉత్తీర్ణులైనారు.

మెరిట్ ప్రకారం

107 జమారి ప్రమోదినీదేవి పాండే (హయిద్రాబాద్)

109 కిందుతాయి మహాజన్ (హైదరాబాద్)

325-నాగుదేవ్ (ఔరంగాబాద్)

ప్రథమశ్రేణి

4 53 మరియు 629.

ద్వితీయ శ్రేణి

13 16 18 22 23 25 27 28 29 30 34 35 44 54 64 71 83 83 89 94 97 90 100 2 3 6 8 12 25 30 4 6 8 43 56 61 2 75 86 9 221 31 8 64 89 92 3 4 5 324 7 9 30 2 4 42 3 4 7 52 4 6 8 82 3 403 11 44 5 62 9 82 7 90 535 9 42 8 9 50 2 6 61 6 72 78 630 54 6 7 62 5 75 89 703 4 9 32 5 44 80 800 35 7 9 43 6 58 65 84 91 905 9 25 6 7 31 2 4 9 40 51 39 మరియు 71.

తృతీయశ్రేణి

2 11 15 17 19 24 33 37 39 40 41 43 46 47 48 50 51 53 55 56 57 59 70 72 74 75 78 79 80 81 84 85 87 90 93 95 98 101 4 10 11 13 14 18 19 24 26 27 29 31 32 35 37 39 40 41 49 50 53 57 58 60 63 65 66 69 70 71 72 73 74 77 78 79 83 85 95 96 97 200 2 4 5 6 9 10 11 12 13 15 16 17 22 26 29 32 34 37 39 41 42 48 49 51 52 53 56 61 65 73 77 78 80 82 83 83 87 91 96 97 98 300 3 04 05 06 07 08 09 10 11 12 14 17 18 20 23 26 28 31 33 36 37 38 39 40 41 45 46 51 57 60 65 68 75 76 77 81 83 [illegible] 94 95 401 02 04 [illegible] 10 14 15 16 21 23 28 30 31 32 34 35 36 38 39 40 41 47 49 50 58 59 60 65 66 68 71 72 75 76 77 78 79 81 83 84 85 88 89 92 93 95 96 99 501 02 03 11 12 13 14 17 19 20 22 24 25 28 31 32 34 36 37 40 41 43 45 46 47 51 53 58 64 65 67 68 69 70 7. 73 75 77 79 80 81 82 83 84 86 88 89 94 96 97 98 99 600 02 07 13 14 17 18 20 24 25 27 29 33 34 41 42 45 49 51 52 55 58 60 63 66 67 68 70 71 72 76 90 92 93 701 02 05 06 07 08 11 12 14 15 16 17 18 20 23 24 26 28 29 31 33 34 37 38 39 40 43 46 48 49 50 52 53 54 56 61 63 71 74 77 82 84 85 87 91 93 98 801 04 05 11 12 13 14 25 27 28 29 30 31 32 33 34 36 38 40 41 42 49 52 54 57 59 60 65 73 74 75 80 81 83 85 86 87 88 89 90 92 93 900 01 03 04 08 10 11 13 15 16 19 33 37 43 46 48 55 58 59 60 61 62 63 65 68 72 73 74 76 77.

భూషణ

మెరిట్ ప్రకారం. 169 శ్రీ గోపాలదాస్ అగర్వాల్ (సికింద్రాబాద్), 674 శ్రీమతి గాయత్రి (లాతూరు), 243 శ్రీ సందమూర్ పరీక్ (ఔరంగాబాద్).

ద్వితీయశ్రేణి

19 40 46 49 50 76 121 47 51 58 59 61 67 81 82 88 91 203 4 5 8 21 27 35 41 45 58 60 301 48 55 414 27 31 31 35 39 4 49 52 58 77 90 95 506 15 20 37 49 87 600 73 89 99 700 1 6 32 42.

తృతీయ శ్రేణి

7 8 10 11 13 14 26 27 28 33 34 36 39 41 42 48 51 53 61 62 64 66 74 83 85 92 93 95 102 4 6 7 8 16 20 23 25 26 33 35 38 37 39 45 48 54 55 60 62 64 65 66 68 71 80 85 89 90 93 206 7 10 11 18 19 20 22 23 24 29 36 37 42 46 47 48 50 53 56 78

ఈమాసానికి రైతులకు సూచనలు

శ్రీ కె-రాధాకృష్ణారావు

ఇది ఏప్రిల్ నెల మనమంచాంధ్ర వారం మన్మథనామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి శుక్రవారము మొదలు- వైశాఖ శుద్ధనవమి శనివారంవరకూ నన్నమాట. ఈమాసంలో మనకొచ్చే ముఖ్యపండుగలు.

1వ తారీఖు శుక్రవారం శ్రీరామ నవమి 7వ తారీఖుగురువారంహనుమజ్జయంతి.

వ్యవసాయరీత్యా ఈ మాసంలో వచ్చే ముఖ్యకార్యములు రేవతి, అశ్విని, మన తెలుగుసామెతల నరుసరించి రేవతి, కార్తె అంతముఖ్యమైనది కాదు. ఇహ "అశ్వినిలో" అశ్వనికరిస్తే అంతానష్టము, అనాసామేత, అంటే అశ్వినిలో వర్షాలుపడ్డాయి అంటే పంట గూడెక్కుతుందన్న మాట. పంట కోతలనరుయంఅని. ఈఒక్క కార్తె తప్పించుకు బయటపడ్డామా అంటే- పైరుయింటికి చేర్చుకోని కోయిగా కాలక్షేపం చేయవచ్చు.

ఈనెలలో ఎండలు విపరీతంగా వుంటాయి. వడగాలి, దుమ్మూ ప్రజలు కాయి-పంట కోతలుకానీ పెంటనే భూమిదున్నడం మంచిది. ఇందులో అశ్రద్ధ చేయకూడదు. ఎందుకంటే దుక్కిచాలని చేసుకి ఎరువు ఎంత పెట్టినా వట్టిదే" కనుక బాగాదున్న మంచి ఎంతఎరువువేసినా లాభంలేదు దుక్కికి ఒక మంచికళ వుంటుంది. పంట కోసినవెంటనే దున్నడం మంచి రైతుల లక్షణం. అందుకనే "దక్కి-చలుపే చలువ, తల్లిపాలే పాలు" అని పూర్వులసామెత. పిల్లలకు తల్లిపాలు ఎంతచలువో భూమికి నక్కడ మైనదుక్కి అంతచలువన్నమాట

దా దాపు అన్నిప్రాంతాల్లోను 'శాదీ' వరికోతలు సానుతుంటాయి. విత్తనానికని వుంచినగింజలను జాగ్రత్తగా పోసుచేసుకొని భద్రపరచండి. ఆ చివరిఅలుకళ్ళకు భూమి సాగు బాట్లు సాగిస్తూ వుండాలి నీటినదు పాయింపున్నచోట్ల వేసంగి పరిసాగు చేయడం చాలామంచిది. అలుకళ్ళు, నాట్లు అశ్వినిలో ప్రారంభమవుతవి.

రబ్బీ జొన్న, మొక్కజొన్న కోతలు [illegible] పూర్తయివుండాలి. గింజలను, చొప్పను జాగ్రత్త పరచుకోండి.

గోధుమకోతలు కూడా యీమాసంలో పూర్తిచేయాలి. పశువులగాసానికి గడ్డిని జాగ్రత్తపరచండి. చెట్లకు పంట బాగాఎదుగుతుంటుంది. ఎక్కువ తోటల్లో కలుపుతీయడం నీరు కట్టడం సాగిస్తూవుండాలి. వెలక భూములకు బారాకోక పర్యాయము, రేగడిభూములకు ఏడు రోజులకొక పర్యాయము చొప్పున నీరుకడుతూ వుండాలి. కోతలయిన భూముల్లో తొలిసాగుబాట్లు జరిగించాలి. అడ్డాని చెరుకుతోటలకుకూడా యీవిధంగానే నీరుకడుతూ వుండాలి.

రబ్బీపత్తి విరడం పూర్తయివుంటుంది. కనుక భూమిని దున్నివదలివేయడంచుంది. కరీఫ్ పత్తి సాగుచేయదలచుకొన్న భూములలో ఒక్కర్ తోలడంచుంది.

మూనెగింజలలో అముదాలువిరడం పూర్తిచేయాలి. పద్మికాయలను ఏరతోరండి.

పొగాకు సాగుచేయ దలచుకొన్న రైతులు భూములను దున్నడం ప్రారంభించాలి. దీనివల్ల వర్షాలేమాత్రంపడ్డా దానివల్ల లాభంపొందవచ్చు.

చీడలు తెగుళ్ళలో ముఖ్యంగా చెరుకుకు కర్రతొలిచే పురుగు, కాటుక పట్టిన ఎక్కువనష్టాన్నికలుగచేస్తుంది కాబట్టి తగిన నస్యరక్షణ చెంటనే చేయాలి.

ఇహ మనకొబరితోటల్లో ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలసియుంటుంది. ఇటు వేసంగికూరలను పండిస్తూ అటు వర్షాకాలపు కూరలకని మళ్ళతి తయారు చేస్తూవుండాలి ఈమాసంలో చెండ, గోరుచిక్కుడు విత్తనాలను పరునలతో నాటవచ్చు. వంగ, మెరపనారుమడ్లనుట

అగ్నిప్రమాదం

50 ఇళ్ళు, 3 వేల మణుముల ధాన్యం పరశురామప్రీతి

అలహాబాదు, మార్చి 30

గత రాత్రి ఇక్కడికి 30 మైళ్ళ దూరానగల గర్హారి అనే గ్రామములో గతరాత్రి అగ్నిప్రమాదం సంభవించి నందువలన కోలలుకోతి సిద్ధపరచబడిన 2వేల మణుముల ధాన్యం, మరికొన్ని ఇళ్ళు కాలిపోయాయి. ఈ పరశురాము ప్రీతివలన 50 కుటుంబాలకు నిలవ నీడలేకుండా పోయింది.

ఒకయువకునికి ఒంటిపై కాల్పులు సంభవించాయి.

అగ్నిప్రమాదపు కారణం తెలియరాలేదు.

మల్లంపల్లిలో కమ్యూనిస్టుల దౌర్జన్యం

హుజూరాబాద్, మార్చి 28

మల్లంపల్లిపట్టీ కాంగ్రెసు అధ్యక్షుడిట్లు వ్రాస్తున్నాడు.

హుజూరాబాదు తాలూకా మల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ బహిరంగ సమావేశము జరుగుచున్న అవసరమున ఒక దొరేగింపు కాంగ్రెసుపార్టీవారి గ్రామంలో తిరుగుచుండెను. ప్రజలు కాంగ్రెసుకు చూపుకున్న ఉత్సాహమును చూచి ఓర్వజాలక కొందరు కమ్యూనిస్టులు కలుగచేసుకొని అప్పటికప్పుడే వారుకూడా ఒక దొరేగింపు కయ మొదలిడిరి. ఈ రేగింపు తీయుట కమ్యూనిస్టులు ప్రభుత్వమును, పోలీసును నానాబూతులుతిట్టుచు కాంగ్రెసు దొరేగింపుకు కొరుచుచు కాంగ్రెసువారి పైబడి కొట్టకుండా దడుకుండకొట్టుటకు జూచుకొనిరి. కాంగ్రెసుకార్యకర్తలు శాంతివహించి కమ్యూనిస్టులు చేయుచుండెడి చర్యనుచూచి ఆశ్చర్యపడిరి. అంతేగాని ఇంకేలాంటి హింసాత్మక చర్యకు కాంగ్రెసు కార్యకర్తలుబూనుకొనలేదు. అంతలో గ్రామస్థులందరు ఏకమై తగవు తీర్చి, కమ్యూనిస్టులను పీదార్చి ఇండ్లకుపంపిరి. పిల్లకుట్రలాంతముగా సమావేశమునకాంగ్రెసువారు ముగించుకొనిరి. ఈప్రకారంగాకమ్యూనిస్టులు కలుగచేసుకొనియున్నట్లయితే [illegible] లో శాంతిభద్రతలకు భంగంకలిగి చర్యలకుపూనుకొనుచున్నారు కాబట్టి ప్రభుత్వం శాంతి రక్షణచర్యలుగైకొనగలదని ఆశించుచున్నాము.

సాయంత్రపుపేళ నాటి వరునగా నాలుగయిదురోజులు. చెట్లునాటుకోవడానికి ఎండమండి కాపాడాలి. కర్రూజ, తర్బూజ విత్తనాలను ఆరడుగులదూరం చొప్పున గుంటలలో నాటాలి. ఇంతకు ముందునాటినవి తీసివేసి కోతకు అందివుండాలి వీటిని చీడలు, పురుగులు తగులకుండా అకలమీద బూడిక జల్లుతూ వుండండి.

ఆకుకూరలలో, తోటకూర, గోంగూర, గంగాబాయిలికూర మొదలయినవి వారంపదిరోజుల వ్యవధితో అలుకకూడవస్తే వేసంగిఅంతా వంటింటికి కాయ, కూరగన్నకటుంగా అందుకాయి. ఉల్లిగడ్డ గడ్డలు తయారయి వుంటవి. వీటిని జాగ్రత్తగాత్రవ్వి తీసి, బాగాఆరబెట్టి నిలువచేయండి.

మీలోకాంతమంది ద్రాక్షకూడ పెంచుతూవుండవచ్చు. ద్రాక్షతీగెకు ఈమాసంలో ప్రూనింగ్ అంటే కొమ్మలను కత్తిరించాలి. రెండేళ్ళ వయసుదాటిన చెట్లకుమాత్రమే యీ పనిచేయాలి. దీనిమూలాన చెట్టుదిగిబ్బ బాగా ఆకువేస్తుంది- చిటికెన వేలు మందాన వున్న కొమ్మలను ఒకమొగ్గ మాత్రము వుండనిచ్చి కత్తిరించాలి. కొమ్మలు కత్తిరించినతరువాత, చెట్టు ఒక్కంటికి, పదికట్టల దొడ్డిఎరువు మూడుశేర్లపిండి, రెండుశేర్ల చేపపొట్టు రెండుశేర్లసూపరు ఫాస్ఫేటుచొప్పున ఎరువువేసి నమృద్ధిగా నీరుకట్టాలి

మామిడికాయలు బాగా పూరుతుంటవి కాబట్టి చెట్లకు బాగా నీరు కడుతూ వుండాలి. నిత్యజాతిచెట్లు పూస్తుంటయి కాబట్టి బాటికి ఎరువువేయడంముఖ్యం. నలోటవండ్లు కాతకందుతయి. చెట్లకు ఎరువువేసి నీరుకడుతూ వుండాలి.

జామతోటల్లో దుక్కిదున్నడం మంచిది.

బాగా నీటివసతివున్నచోట అరటి మొక్కలు నాటవచ్చు. మొక్కలకు బాగా ఎరువువేసిన గుంటలలో అరటి ఎండిన అరుకులదూరాన నాటాలి.

ఇవి యీమాసంలో రైతులుచేయవలసిన పనులు

(వి, ఐ ఆర్. సౌజన్యంతో)

'సేట్' పదానికి స్వస్తి

సేఠ్ గోవిందదాస్, ఎం-పి.చే

జబల్‌పూర్, మార్చి 30

మహాకోసల ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు గోవిందదాస్, ఎం. పి. తనపేరుకు ముందుగల 'సేఠ్' పదాన్ని యిక ఉపయోగించనని ప్రకటించారు.

ఆవడి కాంగ్రెసు మహాసభలో సోషలిస్టువ్యవస్థ నమాజ నిర్మాణంపై తీర్మానం ఆమోదించబడటం వలన కాను సమాజములో ఉన్నతస్థానానికి చెందినట్లు దూపే "సేఠ్"ను ఉపయోగించడం సమంజసం కాదని ఆయన అన్నారు.

అఖిలహైద్రాబాద్ షెడ్యూల్డు తరగతులు, జాతులు, సేవర్గ జాతులు వెనుకబడిన తరగతుల — ప్రథమ మహాసభ —

హయిదరాబాద్, మార్చి 29

అఖిలహయిద్రాబాద్ షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు ట్రయిబులు, మాజీసేవర్గజాతులు, ఇతర వెనుకబడిన తరగతుల ప్రథమ మహాసభ మార్చి 31, ఏప్రిల్ 1, 2 తేదీల్లో డిప్యూటీ మంత్రి శ్రీ శంకరదేవ్ అధ్యక్షతన ప్రకాశగిర్జీ కోఠీలో జరుగుతుంది. దీనికి 240మంది డెలిగేట్లు హాజరవుతారు. ఆచార్య కాకా కాలేల్కర్ దీనిని ఏప్రిల్ 1న ప్రారంభిస్తారు

ఆంధ్రసారస్వతపరిషత్తుపరీక్షల తరగతులు

వైరా, మార్చి 28

1955 జూన్ మాసములో జరుగు ప్రాథమిక, మాధ్యమిక, ప్రవేశ, విశారద, పరీక్షలకు '25 ఏప్రిల్ 1955 నుండి పారప్రవచనము చేయుట జరుగును. విశారద పూర్వోత్తర భాగములకు, ప్రవేశలో 1, 2 పత్రములకు, స్థానిక, పాఠశాలలో నుపాధ్యాయులుగా నున్న శ్రీ కొంతాల్లి కృష్ణమూర్తి గారు, శోధనచేయుదురు. [illegible] గంటలు 7-30 నుండి, 10-30ల తరగతులు [illegible] 3 గం. నుండి, గం[illegible] తరగతి ప్రవచన జరుగును. పైపరీక్షలకు పాల్గొనదలచినవారు కార్యదర్శి ఆంధ్ర సారస్వత పరిషత్తుశాఖ వైరా వయా ఖమ్మం అను చిరునామాకు వ్రాసి వివరములు, తెలిసికొనగలరు

జమ్మూలో నిషేధాజ్ఞ

జమ్ము, మార్చి 30

జమ్ము జిల్లామెజిస్ట్రేట్ నిన్ననగర మునిషేధ ఆజ్ఞలో బహిరంగసమావేశాలు, ఊరేగింపులు, జరుగరాదని నిషేధించారు.

ఈ సందర్భంలో జారీచేయబడిన ఒక ప్రభుత్వ ప్రకటనలో ఈ నిషేధ అవసరం అత్యవసర పరిస్థితి ఏర్పడటం వల్లనని పేర్కొనబడింది.

(వస్తుతంపాకిస్తాన్ఆక్రమణలోగల మిర్పూరుజిల్లా శాంతిశిబిరాలు మొన్న పెద్ద ప్రదర్శనం చేశారు. శాంతిశిబిరాన్ని ప్రారంభించడంలోనూ మిర్పూరు శాంతిశిబిరసంఘం అధ్యక్షుడు నిర్వహించబడినాడు.

సింహళంనుండి పొగాకు ఎగుమతి

కొలంబో, మార్చి 30

ఆరు నాసంకాలు జాఫ్నా (ఉత్తర సింగళం) 8 లక్షల రూపాయల విలువగల పొగాకు, దక్షిణభారతదేశంలోని అలప్పికి వస్తున్నది. మార్చి 31 నుండి భారతదేశంలోనికి పొగాకు రాకూడదని నిషేధించబడినందున ఇది తొందరగా ఆ నగరములోనికి వస్తున్నది.

మూడు నౌకలు నాలు యిప్పటికే పొగాకును దిగుమతిచేసినవి. ప్రస్తుతం జాఫ్నాలోని పొగాకునమితి ప్రతినిధి సింహళంలో ఇండియా ఏజంటుగా పనిచేస్తున్నాడు.

శ్రీ ఎం-జి- లక్ష్మీనరసు

హయిద్రాబాద్, మార్చి 30

అంతర్జాతీయ కౌన్సిల్ చేంబర్ కు చెందిన ఇండియన్ నేషనల్ కమిటీలో సభ్యుడయిన శ్రీ ఎం. జి. లక్ష్మీనరసు అంతర్జాతీయ కౌన్సిల్ చేంబర్ 25వ కాంగ్రెసుకు ప్రతినిధిగా ఎన్నికయ్యారు. ఈ సమావేశము మే 15 నుండి 21 వరకు జరుగుతుంది

ఫెర్టిలైజర్లకై రాష్ట్రాలకిచ్చిన అప్పులు

లోకసభలో ఆహారమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 30

ఈనేడు లోకసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆహారమంత్రి శ్రీ ఎ. పి. జైన్ ప్రాతపూర్వకమైన సమాధానమిస్తూ 1954 55లో వివిధ రాష్ట్రాలకు 9 కోట్లు అప్పుగాఇవ్వబడినట్లు తెలిపారు. ఈఅప్పు యీ రాష్ట్రానికి సమర్పించిన సిఫారసులకు అభినందిస్తూ నేడొక ప్రకటన చేశారు

వెనుకబడిన తరగతుల సమస్యపై ప్రభుత్వాభిప్రాయమేమిటో తెలిసిన తరువాత యీ సిఫారసులకు సరిగతగాఅభినందించే అవకాశం ఉంటుందని వీరన్నారు. ధైర్యంతో నిజపరిస్థితులనగుర్తించి వాటి పూర్వపరాలు కావించబడిన యీ సిఫారసులు వెనుకబడినతరగతుల వారి సమగ్రాభివృద్ధికి తోడ్పడగలవని వీరన్నారు.

కొండా లక్ష్మణ్ ఒక ప్రకటనచేస్తూ యీ సిఫారసులను కేంద్రం ఆమోదించి వెనుకబడిన తరగతులవారి అభివృద్ధికి పాటు పడగలదని ఆశించారు.

నేడు శ్రీ శంకరదేవ్ అఖిలభారత షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు ట్రయిబ్‌లు, మాజీసేవర్గ జాతులు ఇతర వెనుకబడిన తరగతుల మహాసభ అధ్యక్షులు హైదరాబాద్ లో టిరియంటల్ హోటల్‌నందొక విలేఖరులగోష్ఠి జరిపారు. ఈ మహాసభలో ఫెడరేషన్ ఏర్పాటు ఒకటి జరుగగలదు. ఇతర వెనుకబడిన తరగతులవారి సాంఘికార్థిక రాజకీయోన్నతికి పాటుపడగలదని శంకరదేవ్ అన్నారు.

వెనుకబడిన తరగతులనంతట దళిత జాతిసంఘం, గోండ్ల సంఘం, లంబాడాసంఘం మున్నగునవన్నీ యీ ఫెడరేషన్‌కు అనుబంధంపడగలవు

ఒకోక్క సంఘం [illegible] నాలుగు అయినా సైక్షణ్ పర్యవేక్షణాధికారం ఫెడరేషన్ కుంటుందని శ్రీ శంకరదేవ్ అన్నారు.

(ఎ-ఎన్-ఎస్)

శ్రీరామనవమి ఉత్సవసందర్భములో 1 4 1955 సాయంత్రము 6 గంటలకు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమునందు కవిసమ్మేళనము మూసీఖిల్లా లో జరుగును. విఖ్యాత కవులు శ్రీ దాశరథి, కోవెవంతులు, శ్రీ విట్టూరి శ్రీ బల్లా మున్నగువారు రామాయణ వ్యక్తులగురించి గానము చేయుదురు. మరియు శ్రీరాముని జీవిత మునుగురించి పండితులుపన్యసింతురు.

మున్నూరుకాపు యువక మండలి

12 వ సమావేశం

హైద్రాబాద్, మార్చి 30

నిన్న యిసామియాబజారులోని మున్నూరుకాపు హాస్టల్‌లో అఖిలభారత మున్నూరుకాపు యువకమండలి 12 వ సమావేశాన్ని సికింద్రాబాద్ మేయర్ శ్రీ ఎస్.ఆర్. వెంకటేశం ప్రారంభించారు. దీనికి రాష్ట్రమునుండిన తరగతుల సంస్థ అధ్యక్షులు శ్రీ బోజ్జా నరసింలు అధ్యక్షతవహించారు.

శ్రీ వెంకటేశం తమప్రసంగంలో స్వయంసహాయపు ప్రాముఖ్యాన్ని తెలియబరిచి తమ తమ అభివృద్ధికోసం వెనుకబడిన తరగతులవారు స్వచ్ఛంద సేవావృత్తి జరుపాలని ఉద్బోధించారు. ఇంకా యువకుల బాధ్యత మరింత అధికమని ఆయన పేర్కొన్నారు.

మండలి ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్. అంజయ్య మండలి నివేదిక చదువగా సినిమా ప్రదర్శనంద్వారా రు 500 లభించినట్లు ఆ ధనం వారు వెనుకబడిన తరగతుల్లో పేదవారికి పంచినట్లు ఆ నివేదికలోతెలిపిరి.

సాంఘికసేవా శాఖ అసిస్టెంట్ డైరెక్టరు బాబారావువర్మ, ఎం. నరసింగరావుగార్లుకూడా మాట్లాడారు.

(ఎ. ఎన్. ఎస్)

వరంగల్ విద్యార్థులచే ఇటుకలతయారీ

మనోహర్ స్మారకవార్డు నిర్మాణానికి

వరంగల్, మార్చి 30

వరంగల్ కలెక్టరేట్ శ్రీ కె. శ్రీలక్ష్మీనరసింహారెడ్డి నాయకత్వాన 15 మందివిద్యార్థులు వారంరోజులుగా ఇటుకలనిర్మాణంలో పాల్గొని కాయకష్టపు గొప్పదనానికి మార్గదర్శకంగానిలిచారు.

ఇంతవరకు విద్యార్థులు 18 వేల ఇటుకలు తయారుచేశారు ఏప్రిల్ 8న [illegible] పనిచేస్తారు. ఏప్రిల్ 1 నుండి వీరితోపాటు [illegible] విద్యార్థులు కూడాచేరి పనిచేస్తారు.

హైద్రాబాద్ స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొనని విద్యార్థినీ యువకత్వం పూనిన కీ॥శే॥ మనోహర్ రావు స్మారకచిహ్నంగా వరంగల్ అమరవీరులకట్టబడే మనోహర్ వార్డుకు యీఇటుకలు విరాళంగా-ఇవ్వబడగలవు.

డిప్యూటీ కార్మికమంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగం కూడా యీఇటుకల నిర్మాణంలో ఏప్రిల్ 3వ పాల్గొనగల

రేడియో

హైదరాబాద్

శుక్రవారం, మార్చి

411 0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6 50 సుప్రభాతం 6.6-55 కార్యక్రమ సమీక్ష 7-00 వి. వా; 7-15 గ్రామసంగీతం 7-45 కీర్త 8-00 అం. వా; 8-15 హిం. వా; 8 30 గోవిందరావు దాన్త లేఖయూర్ 9-00 శ్రీసారసమాప్తి.

మ॥ 11-45 శ్రీరామనవమి ఉత్సవము కాలిగూడ రాత్రుండిర్మండి రిలే 12-30 భక్తిగీతాలు 12- 50 మ. వా; 1-00 మహిళా సమాజం పారంగి కథ సీతాస్వయంవరము (మొల్లరామాయణము) కాస్యకథనము వివాహవిషయములో తల్లిదండ్రుల ప్రమేయము కథను గోష్ఠి 1-45 జి ఆర్. మహాలింగం వేణువు 1- 50 వి. వా; 2-00 పసార సమాప్తి.

సా॥ 5 30 సులామ్ హుస్నేకథ 5-45 కీర్త 6- 00 మహాటీలో కార్యక్రమం 6 30 పారంగి వయోలిన్ 6-40 స్థానిక ప్రసారములు 6- 45 గ్రామసీమ రంగనాథ రామాయణ కథనము 7-00 వి వా; 7-15 గ్రామసీమవ్యవసాయ పనులోక్య 'విషయములపై శ్రోతల ప్రశ్నలకు సమాధానము 7-45 కీ. వా, 8 00 ఉర్దూ సంగీత 8-00 అం. వా. 9-15 ఉ- వా, 9- 31 వర్తమాన (భాన) సంధ్యాక జానకి - రేడియో అతవరణ పిల్లలక్ష్మీకాంతం 10-00 గోవిందరావు దాంతలే ఖయాల్ 10-30 ప్రసారసమాప్తి.

పి-సి-సి- అధ్యక్షులు శ్రీ వి. నరసింగరావుగారు మార్చి 30 న పొన్నలకుంటలో విద్యాకర్మకనతి కృతములో వరంగల్ విద్యాకర్మ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

చిలుకూరి శ్రీ వెంకటేశ్వర స్వామివారి రథోత్సవం [illegible]

న్యూయార్క్ ప్రత్యేకం

న్యూయార్క్-మార్చి 30	
ప్రారంభం	33-45
ముగింపు	33-29

రు. శ్రీ రాజలింగం ఒకసంఘం ద్వారా విద్యార్థులకు సహాయపడుతున్నారు. శ్రీ. మనోహర్ రావుకు జోహార్లర్పించారు. (ఎ-ఎన్-ఎస్)

రేపే 3-30 గం॥ గొప్ప విడుదల.

1955 సం॥ లో మొదటి గొప్ప చిత్రం. మహాత్తర భక్తిరస సంగీత చిత్రం.

నవకళా నికేతన్ వారి "చక్రధారి"

తా॥ నిరూపరాయ్- శ్రీలోక్ కపూర్- యశోదరకట్జు.

దర్శకత్వం:- రామన్. బి. దేశాయ్. సంగీతము:- అలినాస్ వ్యాస్.

రాజేశ్వరి టాకీస్ సికింద్రాబాదు.

జగత్ పిక్చర్సు రిలీజ్.

Trupix.

నేడే 6-15 గం॥ లకు గొప్ప విడుదల.

పక్షిరాజా స్టూడియో వారి

అజాద్

తారలు:- దిలీప్‌కుమార్, మీనాకుమారి ఓంప్రకాశ్, ప్రాణ్, రాజ్ మెహ్రా, బద్రీప్రసాద్, నాజిర్, షమ్మి.

నిర్మాత దర్శకులు:- యస్. యమ్. యస్. నాయుడు. సంగీతము:- సి. రామచంద్ర.

మీ సీట్లను ముందుగా రిజర్వుచేసికొనండి

ప్రభాత్ హయిద్రాబాదు ప్లాజా సికింద్రాబాద్

Cima. ప్లాజావద్దశేట్లవివరములు. 0-7-0,0-14-0,1-8-0, 2-4-0. రాజశ్రీ రిలీజ్.

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A. FOR THE GOLKONDA PUBLICATIONS LTD. AT GOLKONDA PRESS, SECUNDERABAD.